జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 07 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 242 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:14 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

## డీఎస్పీలకు శిక్షణ కార్యక్రమం

**ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి**

హైదరాబాద్,నవంబర్ 6(ప్రజాజ్యోతి): గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు.

మిగతా1 2లో..

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

**12కివాయిదా వేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు

మిగతా 2లో..

# వందేమాతరానికి 150 ఏళ్లు

### ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు


### నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని

### 8న వారణాసి పర్యటనకు ప్రధాని

### 4 కొత్త వందేభారత్‌లను ప్రారంభించనున్న మోడీ

న్యూఢిల్లీ,నవంబర్6(ప్రజాజ్యోతి): జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా

మిగతా 12లో..



## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- డిప్యూటి సీఎం సిన్హా కారుపై దాడి



పాట్నా,నవంబర్6(ప్రజాజ్యోతి): దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది.

మిగతా 12లో..

# మెజారిటీ విజయమే

**జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి**

**చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు**

- ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
- బీఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సీఎం దిశానిర్దేశం





హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న

మిగతా 2లో..

## నియామకాలు చెల్లవు

**కొత్త నోటిఫికేషన్లు జారీచేపట్టండి**

**తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్**

**ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు**



హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకోవచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

## తెలంగాణ కల్చర్ పుణ్యం కేటీఆర్‌దే: తుమ్మల

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి

మిగతా 2లో..

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

- ఇందులో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే.. మరి హిందువులో!?
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,నవంబర్ 6(ప్రజాజ్యోతి): గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ,

మిగతా 2లో..

## ముస్లిం టోపీ పెట్టుకునే రోజు వస్తే తల నరుక్కుంటా

**బోరబండలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

**ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించపర్చను**

**టోపీ పెట్టుకుని, నమాజ్ చేస్తూ డ్రామాలాడుతున్నరు**

**జూబ్లిహిల్స్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి**

**బండి బోరబండ ప్రచారానికి అనుమతి నిరాకరణ**

**పోలీసుల తీరుపై మండిపడ్డ బీజేపీ శ్రేణులు**



హైదరాబాద్,నవంబర్ 6(ప్రజాజ్యోతి): బోరబండ ఎన్నికల సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఓట్ల కాంగ్రెసోళ్లు తురకోళ్ల లెక్క టోపీ పెట్టుకుని, నమాజ్ చేస్తూ డ్రామాలాడుతున్నరు. మళ్లా చెబుతున్నా.. నేను అట్లాంటి పని చేయను. ఎందుకంటే నేను హిందువును. ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించపర్చను. ఒకవేళ టోపీ పెట్టుకునే పరిస్థితే వస్తే నా తల నరుక్కుంటా. టోపీ మాత్రం పెట్టను" అని ప్రకటించారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో నిర్వహించిన సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై సంజయ్ మాటల తూటాలు పేల్చారు. "కాంగ్రెసోళ్లను చూస్తుంటే అనుమాన మొస్తుంది. వీళ్ల డీఎన్ఏను చెక్ చేయాల్సిందే.." అంటూ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. దివంగత బీఆర్ఎస్

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**మూడ్రోజుల పాటు మందు బంద్**

హైదరాబాద్, నవంబర్6(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే

మిగతా 12లో..

## విద్యాసంస్థల సమాఖ్యకు ఎదురుదెబ్బ

**8న సభ నిర్వాణకు పోలీసులు అనుమతి నిరాకరణ**

హైదరాబాద్, నవంబర్6(ప్రజాజ్యోతి): ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 8న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన స్వాంతన మహాసభకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. సరూర్‌నగర్, ఉప్పల్, పరేడ్‌గ్రౌండ్ మైదానాల్లోనూ సభలకు

## కోడ్‌ను ఉల్లంఘించేలా సీఎం ప్రసంగాలు

**ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?**

- ఈసీకి మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూటి ప్రశ్న
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఆగ్రహం
- బీఆర్కే భవన్‌లో ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు



హైదరాబాద్,నవంబర్ 6(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాలు కోడ్‌ను ఉల్లంఘించేలా ఉన్నా ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఈసీని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకపోతే పథకాలు బంద్ అవుతాయని సీఎం అనడం కోడ్ ఉల్లంఘన కాదా..? అని ప్రశ్నించారు.తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి ఇంకా మూడు రోజుల గడువే ఉంది. ఎన్నికల కమిషన్ దృష్టికి బీఆర్ఎస్

మిగతా 12లో..

# సంపాదకీయం

## అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు !

ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఆ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమెక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమోక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమోక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు. వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం సాధించి ట్రంప్‌కు సవాల్ విసరడం సామాన్య విషయం కాదు.

## లారీని ఢీకొన్న బైక్

**బాపట్ల,నవంబర్6(ప్రజాజ్యోతి):** బాపట్ల జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణంలోని గడియార స్తంభం కూడలిలో వేగంగా వెళ్తున్న బైక్.. లారీని ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో ఒకరు గుంటూరు జిల్లా కొరిటపాడుకు చెందిన 21 ఏళ్ల షేక్ రిజ్వాన్ కాగా, మరొకరు 21 ఏళ్ల చింతల నానిగా గుర్తించారు. తొలుత ఇద్దరు యువకులు సరదాగా స్థానిక సూర్యలంక బీచ్‌కు వెళ్లారు. మూసివేశారని తెలియడంతో గుంటూరు వైపునకు పయనమయ్యారు. ఇంతలో చీరాల నుంచి గుంటూరు వైపు వెళ్తున్న లారీని బలంగా ఢీకొట్టింది బైక్. ఈ ఘటనలో బైక్‌పైనున్న ఇద్దరు యువకులు ఒక్కసారిగా ఎగిరిపడి.. అక్కడిక్కడే మృతిచెందారు. ప్రమాద ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్థానిక సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మెజారిటీ విజయమే

మొదటిపేజీ తరువాయి..

ఖ దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది.ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.

## ముస్లిం టోపీ పెట్టుకునే రోజు వస్తే తల నరుక్కుంటా

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం వెనుక మాజీ మంత్రి కేటీఆర్ హస్తం ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. "ఇది నా మాట కాదు. గోపీనాథ్ తల్లి చెప్పిన మాటనే చెబుతున్నా. సీఎం రేవంత్ రెడ్డికి ఏ మాత్రం పౌరుషమున్నా గోపీనాథ్ మరణంపై సమగ్ర దర్యాప్తు చేయించాలి. కేటీఆర్ ను బొక్కలో వేసి థర్డ్ డిగ్రీ విచారణ చేయాలి. అప్పుడే వాస్తవాలు బయటపడతాయి"అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పెద్ద మూరు డు.. ఆయన కొడుకు ఇంకా మూరు డు. ఈమధ్య జనతా గ్యారేజ్ డైలాగ్ కొడుతున్నడు. మూడేళ్ల తరువాత వాళ్ల అయ్య బయటకు వస్తడట. సీఎం అయితడు. జనం చస్తుంటే రాడు.. రైతులు అల్లాడుతుంటే రాడు. యాక్సిడెంట్స్ అయి జనం పోతుంటే రాడు... ఇగ సీఎం ఎక్కడైతడు? అసలు కేటీఆర్ కు తండ్రి సీఎం కావాలనే ఆశ లేనేలేదు....తండ్రిని పక్కకు తోసి ఎప్పుడెప్పుడు సీఎం కావాలని చూస్తున్నడు కేటీఆర్ కు వావి వరసల్లేవు. చిన్నా పెద్దా ముసలి ముతక అనే తేడా లేనే లేదు. హింస పెట్టిండు.. కల్వకుంట్ల కవిత.... అంతో ఇంతో తల్లిదండ్రులను అంతో ఇంతో మంచిగ చూసుకునేది ఆడపిల్లలే మీ అన్న, మీ బావ, మీ బాబాయి కొడుకుతో జాగ్రత్త.... అప్పుడప్పుడు కేసీఆర్ దగ్గరకు వెళ్లి బాగోగులు చూసుకో అని సలహా ఇచ్చారు. ప్రజలు అల్లాడుతుంటే ఓదార్చింది మేం... రైతుల బాధను పంచుకుంది మేం.. ఈ రెండేళ్లలో కేసీఆర్, ఆయన కొడుకు ఎన్నడైనా వచ్చాడా? అందుకే జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కనువిప్పు కావాలి. మాగంటి గోపీనాథ్ చావుకు కారణం కేటీఆరేనని ఆమె తల్లే చెబుతోంది. అందుకే నేను డిమాండ్ చేస్తున్నా. గోపీనాత్ మరణంపై విచారణ జరపాలి. రేవంత్ రెడ్డి... నీకు రోషం, పౌరుషం ఉంటే విచారణ జరపాలి. ట్విట్టర్ టిల్లును లోపలేసి థర్డ్ డిగ్రీ చేసి విచారణ జరపాల్సిందే అన్నారు. .ఎంఐఎం నాయకులు చైన్ స్నాచర్స్...వాళ్లతో జాగ్రత్త. వాళ్లతో జత కొడుతున్న కాంగ్రెసోళు గెలిస్తే ఆడవాళ్ల మెడలో ఉన్న మంగళ సూత్రం కూడా గుంజుకుపోతారు జాగ్రత్త. 6 గ్యారంటీలను అమలు చేస్తామని మాట ఇచ్చిన తప్పిన సీఎం రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ జరిపిస్తానన్న రేవంత్ రెడ్డి .... రూ.9 వేల కోట్ల అవినీతిపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాసిండు. ఎవరిని కాపాడేందుకు లక్ష కోట్ల అవినీతిపై విచారణ అడగడం లేదు? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. దేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి దోచుకున్న పార్టీలు ఏవైనా ఉన్నాయంటే అవి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే. హైదరాబాద్ లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే అది మోదీ ప్రభుత్వం ఇస్తున్న నిధులేజ నేను సవాల్ చేస్తున్నా... హైదరాబాద్ అభివృద్ధిపై లెక్కా పత్రంతో చర్చించేందుకు మేం సిద్ధం. మేం అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే వాళ్లు మతం గురించి మాట్లాడుతున్నరు. వాళ్లవి లక్ష ఓట్లు మాత్రమే... మరి మన ఓట్లు 3 లక్షలు ఓట్లు. కానీ వాళ్ల ఓట్ల కోసం ఒవైసీ సంకనాకుతున్నరు. రావు వచ్చినా, రెడ్డి వచ్చినా మేం చెప్పినట్లు వినాల్సిందేనని ఒవైసీ చెప్పినా పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లు అని మండిపడ్డారు. ఒక వర్గం ఓట్ల కోసం టోపీ పెట్టుకున్న రేవంత్ రెడ్డి ని చూస్తే సినిమా యాక్టర్ వేణుమాధవ్ గుర్తుకొచ్చిండు. రేవంత్ టోపి పెట్టుకుంటే పక్కనే ఉన్న అజహరుద్దీన్ కూడా ఓట్ల బిచ్చగాళ్ల లెక్క చూసి నవ్వుతున్నడు. అజహరుద్దీన్ చేత వక్రతుండ అని గణేష్ మంత్రం చదవించే దమ్ముందా? నీకు దమ్ముంటే...ఒవైసీ సొదురులను భాగ్యలక్ష్మీ టెంపుల్ కు తీసుకుపోయి బొట్టు పెట్టించి అమ్మవారి పాట పాడించే దమ్ముందా? జూబ్లిహిల్స్ ఓటర్లరా... 30 శాతం ఓట్ల కోసం 70 శాతం ఓట్లను పక్కనపెట్టిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



హిందువులారా... మీరంతా ఓటు బ్యాంకుగా మారి మీ సత్తా చాటండి. ముస్లింల ఇండ్లకు పోయి మిక్సర్, గ్రైండర్, కుట్టు మిషన్లు ఇస్తూ దండం పెడుతున్నరు. హిందువులను మాత్రం పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి 40 వేల బురఖాలను తెప్పించాడట. బురఖాలు వేయించి దొంగ ఓట్లు వేయించుకుని గెలవాలని చూస్తున్నడు. ఎన్నికల కమిషన్ ను కోరుతున్నా.... మీరు దొంగ ఓట్లపై నజర్ పెట్టండి. రాముడి వారసులైన బీజేపీకి ఓటేయాలని జూబ్లిహిల్స్ ఓటర్లను కోరుతున్నా. 3 లక్షల మంది హిందూ ఓటర్లంతా ఒక్కటైతే ఎట్లా ఉంటదో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రుచి చూపించాలన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా చేయనున్న ప్రచారంలో భాగంగా బోరబండలో బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మీటింగ్‌కు పోలీసులు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం బండి సంజయ్ మీటింగ్ గురువారం సాయంత్రం కొనసాగాల్సి ఉంది. తాజాగా ఆయన మీటింగ్ కు పర్మిషన్ ఇవ్వకపోవంతో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణుల మండిపడుతున్నాయి. కాంగ్రెస్ తమపై కుట్రలు చేస్తోందని, కనీసం ప్రచారం చేసుకోనివ్వకుండా ఇలా పర్మిషన్ కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే తమ సభకు అనుమతి ఇచ్చి రద్దు చేయడమేంటని బీజేపీ ఎన్నికల ఇంఛార్జ్ ధర్మారావు ప్రశ్నించారు. కచ్చితంగా సాయంత్రం బోరబండలోనే మీటింగ్ జరిపి తీరుతామని స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వెల్లడించారు.

## డీఎస్పీలకు శిక్షణ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి..

రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు.ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్ధవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రెట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

మొదటిపేజీ తరువాయి..

హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

## తెలంగాణ కల్చర్ పుణ్యం కేటీఆర్‌దే: తుమ్మల

మొదటిపేజీ తరువాయి..

తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం (నవంబర్ 6) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల.. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం



మొదటిపేజీ తరువాయి..

400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు.

ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు.

'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు.

ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురించి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# పూర్ణాహుతి నాగవల్లితో ముగిసిన వెంకన్న బ్రహ్మోత్సవాలు







**ఖానాపూర్ నవంబర్ 6(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గతం గత వారం రోజులపాటు జరుగుతున్న శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి వేద పండితులు శ్రీమాన్ చక్రపాణి వాసుదేవచార్యులు చక్రపాణి నరసింహామూర్తి నిమ్మగడ్డ సందీప్ శర్మల ఆధ్వర్యంలో వేదమంత్రాలు గోవింద స్మరణతో గురువారం ఉదయం పూర్ణాహుతి యజ్ఞం సాయంత్రం నాగవెల్లి ఏకాంత ఉత్సవం మహదా ఆశీర్వచనం భక్తుల మధ్య ఘనంగా జరిగింది ఈ యజ్ఞ కార్యక్రమాలలో ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రమ రాజన్న మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ తాజా మాజీ మార్కెట్ చైర్మన్ రాజురా సత్యం దంపతులచే నిర్వహించారు

**లక్కీలో లడ్డు దక్కించుకున్న పంబాల మంగమ్మ శంకర్ దంపతులు :** బ్రహ్మోత్సవాల సందర్భంగా101 రూపాయలతో ఒక్క ఒక్కరికి లక్కీ కూపన్ విక్రయించారు వేలాది కూపన్లలో లక్కీ వెంకటేశ్వర స్వామి లడ్డును లక్కీలో పంబాల మంగమ్మ శంకర్ దంపతులకు దక్కింది బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా వేద పండితులను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది వివిధ విరాళాల దాతలను సైతం ఆలయ కమిటీ సన్మానించింది వారం రోజులపాటు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అడ్డగడ్ల రాజన్న నిమ్మల రమేష్ ఉపాధ్యక్షులు తుమ్మనపల్లి లక్ష్మణ్ కోశాధికారి సుధాకర్ లింగాల రాము రామ్ చిన్న భీమన్న వెన్నం అంజయ్య లింగాల లక్ష్మణ్ నడిమట్ల రమేష్ సాంబారెల్లప్ప సురేష్ రాజేష్ ఎలిగేటి తిరుపతి చైతన్య నరేష్ షికారి శంకర్ రవి రాజేష్ రాజు కృష్ణ చైతన్య నిర్వహణ బాధ్యతలు తీసుకొని సాఫీగా కార్యక్రమానికి సహకరించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఆత్మ కమిటీ చైర్మన్ తోటసత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మాజీ కౌన్సిలర్ కిషోర్ నాయక్ పరిమి లత సురేష్ హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కదార్ల గంగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు ట్రాఫిక్ నియమాల గురించి పాఠశాలల్లో అవగాహన

**- డయల్ 100కి సత్వర ప్రతి స్పందన**
**- ఈ వారం కూడా కొనసాగిన నారిశక్తి కార్యక్రమం**





**నిర్మల్, నవంబర్ 06, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల నాయకత్వంలో నారిశక్తి కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది.నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం నారిశక్తి కార్యక్రమంలో భాగంగా ఈ వారం కూడా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు,మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం,హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ నారి శక్తి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రైస్ మిల్లులలో జరిగిన అవినీతి అక్రమాలు బహిర్గతం చేయాలి

**- సునారికారి రాజేష్ డివిజన్ కార్యదర్శి సిపిఐ(ఎం ఎల్) - న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్**



**ఖానాపూర్ నవంబర్ 6 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజక వర్గంలో రైస్ మిల్లులలో జరిగిన అవినీతి అక్రమాలు బహిర్గతం చేయాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ మాట్లాడుతూ ఖానాపూర్ , కడెం తదితర మండలంలలో పలు గ్రామాలలోగల రైస్ మిల్లులలో నిల్వ ఉన్న రైతుల వరి ధాన్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా తరలించి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్లుల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే సంబంధించిన రైస్ మిల్లులను సీజ్ చేసి నిధులు రికవరీ చేయాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీపార్టీ డిమాండ్ చేశారు. రైస్ మిల్లులో నిల్వ ఉన్న వందల లారీల ధాన్యాన్ని ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు కప్పి తరలించి సొమ్ము చేసుకున్న కుంభకోణాన్ని అధికార యంత్రాంగం స్పష్టంగా బహిర్గతం చేయాలన్నారు. రైతులకు సంబంధించిన దాన్యం తరలించిన తీరుపై సంబంధించిన అధికారులు తీసుకున్న చర్యలపై ప్రజలకు వివరించాలన్నారు. బాద్యులైన అధికారులు కుంభకోణానికి పాల్పడ్డా వారిపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలనిలన్నారు ఒక్కొక్క రైస్ మిల్లులలో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేసింది ఎంత ప్రస్తుతం మిగులు ఎంత సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి ఎంత ఇచ్చారో విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు ఇప్పటికే రైస్ మిల్లులో ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎం అర్ బియ్యం ఇవ్వకుండా పక్క దారి పట్టినట్లు తెలుస్తుందన్నారు. వీటిపై విజిలెన్స్, ఇన్ఫోర్స్మెంట్ అధికారులు సమగ్రంగా విచారణ జరిపితే అవినీతి ఎంత జరిగిందనేది బహిర్గతం అవుతుందన్నారు. గతంలో జిల్లాలో పలు రైస్ మిల్లులలో విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసిన అధికారులు రైస్ మిల్లులను ఎందుకు సీజ్ చేయలేదు ప్రజలకు బహిర్గతం చేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్లుల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, నిధులు రికవరీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు ఆడెపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలను పూడ్చి.. ప్రమాదాలకు చెక్

**- బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ చొరవ - సేవే పరమావధిగా ముందుకు సాగుతూ..**
**- సమాజానికి కొంతైనా మంచి చేయాలని గొప్ప సంకల్పం - మన ప్రాంతం మన అభివృద్ధి నినాదంతో ముందుకు.**
**- సొసైటీ సేవలు వెలకట్టలేనివి - బోథ్ ప్రాంత ప్రజలు**





**బోథ్, నవంబర్ 6, (ప్రజాజ్యోతి) :** బోథ్ మండల కేంద్రం నుండి ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా కేంద్రాలకు వెళ్లే ప్రధాన రహదారిపై బోథ్ బస్టాండ్ సమీపంలోని కోరమండల్ నుండి పొచ్చెర ఎక్స్ రోడ్ వరకు రోడ్డుపై అక్కడక్కడ ఏర్పడిన ప్రమాదకర గుంతలను గురువారం బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు పూడ్చివేశారు. ప్రమాదాలను నివారించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సొసైటీ సభ్యులను ఈ మార్గం గుండా నిత్యం రాకపోకలను కొనసాగిస్తున్న వాహనదారులు, ప్రజలు ఈ సందర్భంగా అభినందించారు. మన ప్రాంతం మన అభివృద్ధి పేరుతో సమాజ హితంగా సాగడం అభినందనీయమని తెలిపారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడు షేక్ అలీ మాట్లాడుతూ ఇటీవల చేవెళ్ల సమీపంలో ఒక గుంత ఒక ఊహించని ప్రమాదనికి కారణమైందని, అందుకే ముందు జాగ్రత్తగా రోడ్డుపై ఉన్న పెద్ద గుంతలను సామాజిక సేవ దృక్పథంతో ఆలోచించి అటువంటి వాటికి చోటు ఉండకూడదని ఉద్దేశంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా పేర్కొన్నారు. కొంతవరకు ఇటువంటి కార్యక్రమాల వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటే చాలని తెలిపారు. ఈ క్రమంలో అటుగా వెళుతున్న సీఐ గురు స్వామి, ఎస్ఐ, శ్రీ సాయి లు గమనించి సొసైటి చేస్తున్న సేవను కొనియాడారు. ఇలాగే ఇటువంటి కార్యక్రమాలతో మరింతగా ముందుకు వెళ్లాలని వెన్ను తట్టి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో తమకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులైన షేక్ అలీ, దాసరి పురుషోత్తం, అబ్దుల్ రౌఫ్, ప్రశాంత్ కోలా, ప్రకాష్, విడిసి చైర్మన్ అల్లకొండ పోతన్న, జూకంటి ప్రశాంత్, రమణ గౌడ్ గొడిసెల తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు - డి.సి.పి.ఓ బూర్ల మహేష్





**ఆసిఫాబాద్ నవంబర్ 06 ప్రజా జ్యోతి :** అసిఫాబాద్ మండలం పరిషణం బాల గ్రామంలో "ప్రత్యేక చైల్డ్ మ్యారేజ్ నిర్మూలన" కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ సమావేశం, అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి (డీసిపిఓ) బూర్ల మహేష్ పాల్గొని బాల్య వివాహాల వల్ల కలిగే సమస్యలను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. డీసిపిఓ బూర్ల మహేష్ మాట్లాడుతూ, బాల్య వివాహం చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సామాజిక సమస్య అని పేర్కొన్నారు. దీని వల్ల బాలికలలో ఆరోగ్య సమస్యలు, విద్యా మధ్యలో ఆగిపోవడం, మానసిక ఒత్తిడులు వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ప్రభుత్వం పిల్లల రక్షణకు కట్టుబడి ఉందని, చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ యాక్ట్ - 2006 ప్రకారం బాల్య వివాహం చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని వివరించారు. వివాహం జరిపే తల్లిదండ్రులు, పంచాయతీ పెద్దలు, బంధువులు, మత పెద్దలు, లేదా వివాహానికి సహకరించే వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం శిక్షించడం కాదు, అవగాహన కల్పించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడడం అని స్పష్టం చేశారు. ప్రభుత్వం బాలికల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తున్నదని, ప్రతి తల్లిదండ్రి తమ కుమార్తెలను చదివించి ఆత్మవిశ్వాసం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం జరగాలి అని సూచించారు. గ్రామాల్లో విద్యా డ్రాపౌట్ రేటు తగ్గించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి కమిటీలు కలిసి పనిచేయాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమగా మాట్లాడి, వారి పాఠశాల పరిస్థితులను తెలుసుకోవాలని, వారిని సానుకూల దిశగా ప్రోత్సహించాలని సూచించారు. బాలలపై హింస, వేధింపులు, లైంగిక దాడులు వంటి వాటిని అరికట్టడంలో సమాజం బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పరిషణం బాల గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రతి గ్రామస్థుడు సహకరించాలని డీసిపిఓ బూర్ల మహేష్ పిలుపునిచ్చారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసినా వెంటనే 112 లేదా 1098 టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. డిసిపియు బృందం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్, ఎంపీఓ మౌనిక, హెడ్‌మాస్టర్ వసంతరావు, సీడీఎస్ సూపర్వైజర్ లైలా, జెండర్ స్పెషలిస్ట్ రాణి, కౌన్సిలర్ చంద్రశేఖర్, శూర్ ఎన్జీవో ప్రతినిధులు దేవాజి, కేస్ వర్కర్ సుకన్య, ఉపాధ్యాయులు విట్టల్, మల్లేష్, ఆత్మరావు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షణకు కృషి చేయాలి-తొడసం శంభు



**ఖానాపూర్ నవంబర్ 6 (ప్రజాజ్యోతి) :** ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని నిర్మల్ జిల్లా ఆదివాసి కార్యదర్శి తొడసం శంభు అన్నారు గురువారం ఖానాపూర్ పట్టణంలోని సుభాష్ నగర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాల నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు మాట్లాడుతూ, ఆదివాసీ సమాజం తమ సంస్కృతి సంప్రదాయాలు సమాజం గర్వించుకోవాలని, ఆదివాసీ కళా-సంస్కృతులు మన గుర్తింపుకు ప్రతీకలని అన్నారు. ఆధునికత మధ్య మన మూలాలను మరిచిపోకుండా, యువతలో సంస్కృతి అవగాహన పెంపొందించడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్ ఉపాధ్యాయ బృందంతొడసం శంభుని సన్మానించారు. కార్యక్రమంలో కుడిమేత విజయ్ తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం నిర్మల్ జిల్లా కన్వీనర్ ప్రధాన ఉపాధ్యయుడు రాజేశ్వర్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోతుల దాడిలో కాలుకు ఫ్రాక్చర్ ప్రాణ సంకటంగా మారిన కోతుల వైనం



**ఖానాపూర్ నవంబర్ 6(ప్రజాజ్యోతి) :** రోజురోజుకు పట్టణాల్లో పల్లెల్లో కోతుల విచ్చలవిడి విహారం వల్ల వ్యక్తులకు ప్రాణ సంకటంగా మారింది గత మూడు రోజుల క్రితం ఖానాపూర్ పట్టణంలో కోతులను నివారించాలంటూ భారీ ర్యాలీ నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే తాజాగా ఉదయం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం పద్మావతి నగర్ కాలనీకి చెందిన గోనే గంగాధర్ పై కోతులు దాడి చేయడంతో, ఆయన కోతుల నుండి తప్పించుకునే ప్రయత్నంలో క్రింద పడి మోకాలు వద్ద బొక్క విరిగింది. ప్రస్తుతం ఆయన జిల్లా కేంద్రంలోని దేవేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగిన సంబంధిత అటవీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని కోతుల నివారణ కమిటీ ప్రకటనలో ఆరోపించారు.

## బస్సు సౌకర్యం కల్పించండి

**- బాబాపూర్ గ్రామస్తుల ఆవేదన**



**చింతలమానేపల్లి:అక్టోబర్ 07, (ప్రజాజ్యోతి) :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని బాబాపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు గత సంవత్సరాలనుండి బస్సు సౌకర్యం అధికారులు కల్పించారు.గత నెలనుండి బస్సును బందు చేయడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నామని, బాబాపూర్, నందికొండ్, లంబాడి హెటీ, గువ్వగూడెం, జాజుల గూడెం, కార్ రెబ్బేన, రెన్వెళ్ళి, బూరెపల్లి ప్రజలు తెలిపారు. బస్సు సౌకర్యం ఉన్న కానీ ఇట్టి బస్సు ను గంగాపూర్, కోర్సిని మార్చినారు. అందువల్ల నిత్యావసర వస్తువులు, విద్యార్థులు పాఠశాలలకు, కాలేజికి వెళ్లాలన్న, ప్రయాణించాలన్న ఇబ్బందులు తప్పడం లేదని. ఆటో లు అధిక చార్జీల భారం అవుతుందని, మాకు గత సంవత్సరము బస్సు సౌకర్యం లేనందున సమస్యను, అధికారులకు విన్నవించగాసానుకూలంగా స్పందించి మాకు డిపో మేనేజర్ మాకు గత సంవత్సరము కల్పించారాని, ఇప్పుడు అదే బస్సు ను రూట్ మార్చినందున పలు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు పడుతున్నమని రవీంద్రనగర్ నుండి బూరెపల్లి కి బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకొంటున్నాము సంబంధిత అధికారులు స్పందించి మాకు బస్సు సౌకర్యం కల్పించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## యువత మదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- వైఎఫ్ఐ ఈవైఎఫ్ఐ మండల కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్**
**- డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం**



**వాంకిడి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలం ఖిరిడీ గ్రామంలో డివైఎఫ్ఐ 46వ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్ పథకావిష్కరణ చేశారు ఆయన మాట్లాడుతూ యువత మదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. పంజాబ్ రాష్ట్రంలోని లూథియానగరంలో డివైఎఫ్ఐ నవంబర్ 1 2 3 తేదీలలో ఏర్పడిందన్నారు. దేశం కోసం అనేకమంది యువత ప్రాణాలర్పించారు అన్నారు వారి త్యాగాల ఫలితమే నేడు డివైఎఫ్ఐ ఆవిర్భా దినోత్సవాలు జరుపుకుంటున్నమన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు అనేక హామీలు ఇస్తూ వాటిని అమలు పరచడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరుద్యోగ యువతను కలుపుకొని నిరసనలు నిర్వహిస్తామని అన్నారు ఉద్యోగం ఉపాధి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు బిజెపి ప్రభుత్వంలో విద్యార్థులపై యువతలపై అనేక దాడులు జరుగుతున్నాయని అన్నారు కొముురం భీం జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించలి.

# రైతులు పండించిన వరి ధాన్యము చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది







- జిల్లా కలెక్టర్ బియం సంతోష్

**గద్వాల నవంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గురువారం ధరూర్ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి రైతుకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టిందని తెలిపారు.ఈ ఏడాది జిల్లాలోని అన్ని మండలాలకు గాను మొత్తం 81 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గతంలో రైతులు తమ ధాన్యాన్ని గిట్టుబాటు ధర రాకపోయినా రైస్ మిల్లర్లకు అమ్మకానికి ఇవ్వాల్సి వచ్చేదని,అయితే ఇప్పుడు ప్రభుత్వం స్వయంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం రైతు సంక్షేమానికి దారితీసే చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు."ధాన్యంలో తేమశాతం 17% కి మించకూడదని తెలిపారు. రైతులు బాగా ఎండబెట్టి,తాళ్లు మట్టి లేకుండా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు.ధాన్యం తూకం వేసి,వివరాలు ఆన్లైన్‌లో అప్లోడ్ అయిన తర్వాత రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయబడతాయని తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల వివరాలు వెల్లడిస్తూ,ఎ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389,సాధారణ రకానికి రూ.2,369, అలాగే సన్న రకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ఇవ్వబడుతుందని చెప్పారు. రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కేంద్రాలకు ధాన్యం సరఫరా సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఇంతకుముందు జిల్లాలోని రైతులు తమ ఉత్పత్తిని కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు కేంద్రాలకు తరలించాల్సి వచ్చేదని, ఇప్పుడు కర్ణాటక నుండి ధాన్యం మన జిల్లాకు రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్స్,గన్నీ బ్యాగ్స్, టార్పాలిన్లు వంటి అవసరమైన సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ఈ సీజన్‌లో జిల్లాలో సుమారు 2 లక్షల టన్నుల ధాన్యం,దాదాపు ₹500 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనుందని,ఇది రైతుల ఆదాయ వృద్ధికి, జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.గతంలో కొనుగోలు కేంద్రంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించి,ఈ సంవత్సరం అన్ని కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే పూర్తి ఏర్పాట్లు చేసినందున రైతులు సమన్వయంతో సహకరించి సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని సూచించారు.గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ఎ గ్రేడ్ వడ్లకు రూ.2,389,సాధారణ రకానికి రూ.2,369 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని,అదనంగా సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.రైతులు తమ పంటలను దళారులకు విక్రయించకుండా,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్మకాలు జరపాలని సూచించారు. అదేవిధంగా మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, మహిళా సంఘాల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు,తూకం సదుపాయాలు, టార్పాలిన్లు వంటి అన్ని వసతులు సిద్ధంగా ఉన్నాయని, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం అమ్మకాలు పూర్తి చేసుకోవచ్చని అన్నారు.ధాన్యం కొనుగోలు జరిగిన తర్వాత రెండు నుండి మూడు రోజుల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని, ఈ విధంగా ప్రభుత్వం రైతుల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తోందని తెలిపారు. పర్యావరణహిత వ్యవసాయం ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, "నేను కూడా రైతు బిడ్డనే.ఈసారి నా పొలంలో సగం భాగంలో యూరియా ఉపయోగించకుండా పంటలు పండిస్తున్నాని,రెండు మూడు రోజుల్లో ఆ పంట ఎంతగా పండుతుందో పరిశీలిస్తున్నాని తెలిపారు. భవిష్యత్తులో రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ శ్రీనివాసులు,ఏఓ శ్రీలత,ఐకెపీ సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల నవంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర వ్యాప్తంగా మిల్లుల యజమానులు తలపెట్టిన సిసిఐ కొనుగోళ్ల బంద్ ను ఉపసంహరించుకోవడం జరిగిందని, ఈ నెల 6వ,తేది నుండి యధావిధిగా పత్తి కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.అకాల వర్షాల వలన ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర (ఎం ఎస్ పి)చెల్లింపు,కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు,తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.మద్దతు ధరలకు కొనుగోళ్లు జరిగేలా చూడాలని,రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని పత్తి కొనుగోళ్లు సీసీఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని ఆయన అన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ అధికారులు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమ శాతం పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు, తూకం పట్ల సక్రమంగా వ్యవహరించాలని సూచించారు.

## ప్రజాజ్యోతి వార్తకు స్పందించిన అధికారులు

- డ్రైనేజ్ నిర్మించడానికి గ్రామపంచాయతీలో నిధులు లేవు:దపంచాయతీ కార్యదర్శి
- రోడ్ల పైన మురికి నీరు ఇడుస్తున్న వారికి నోటీసులు జారీ







ప్రజాజ్యోతి

ఖాజీపూర్ లో సిసి రోడ్డు పైన మురికి నీరు

**నారాయణపేట నవంబర్ 6 (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో రోడ్ల పైన మురికి నీరు అనే కథనం బుధవారం రోజు ప్రజాజ్యోతి పేపర్ లో రావడం జరిగింది. ప్రజా జ్యోతి పేపర్ లో వచ్చిన కథనానికి మండల గ్రామ అధికారులు స్పందించి ఖాజీపూర్ గ్రామానికి వెళ్ళి అక్కడ ఉన్నటువంటి సమస్యను తెలుసుకొని బట్టలు ఉతికిన నీరుని రోడ్డుపై రానివ్వకూడదని అక్కడ ఉన్న కాలనీవాసులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి శజిల్ సూచించారు. అదేవిధంగా రోడ్లపైన బట్టలు ఉతుకుతున్న వారికి నోటీసులు ఇచ్చానని గ్రామ కార్యదర్శి తెలిపారు. డ్రైనేజి నిర్మించడానికి గ్రామ పంచాయతీలో నిధులు లేని కారణంగా ఇప్పుడు నిర్మించలేక పోతున్నామని తెలిపారు. ప్రభుత్వం నుండి నిధులు వచ్చిన వెంటనే డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.డ్రైనేజీ సమస్య ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి డ్రైనేజీ నిర్మించి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని విద్యార్థులు నిరసన

- విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగిస్తా
- ఎస్ఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్






**అచ్చంపేట నవంబర్ 6( ప్రజా జ్యోతి)** ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రం లో వివిధ కళాశాల విద్యార్థులతో కళ్లకు గంతలు కట్టి ర్యాలీ నిర్వహించామని.. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సయ్యద్ పేర్కొన్నారు.ఎస్ఎస్ఐ నగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అని వారు అన్నారు. ఏదైతే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేము అధికారంలోకి రాగానే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధుల పైన విద్యా రంగానికి కేటాయిస్తామని చెప్పి విద్యార్థులు మోసం చేసింది అని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే భవిష్యత్తులో ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అదేవిధంగా అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో కళ్లకు గంతలు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ప్రవీణ్, శివ, తరుణ్, విజయ్, తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పాఠశాలలు, కళాశాలలు, ప్రజా స్థలాల్లో అప్రమత్త పర్యవేక్షణతో గద్వాల్ "షీ" టీమ్: జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

- "షీ"కి చెప్పండి, సేఫ్‌గా ఉండండి - భరోసా, రక్షణ, స్పందన కల్పించడంలో "షీ"టీం సిద్ధం




**గద్వాల నవంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలో మహిళల,బాలికల రక్షణకై పోలీస్ షీ టీమ్ ప్రత్యేక దృష్టి పెట్టి,తక్షణ స్పందనతో కాల్ చేసిన వారికి భరోసా,రక్షణ కల్పిస్తూ, ఆకతాయిలకు చెక్ పెడుతుందని, మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా షీ టీమ్ నంబర్ 8712670312 కు కాల్ చేసి,సేఫ్ గా ఉండాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు,తెలిపారు.గత నెల ' షీ' టీం పని తీరును జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,మహిళలను, బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.షీ టీమ్ ప్రత్యేకంగా రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో,స్కూల్స్,కాలేజ్ (విద్యాసంస్థల)వద్ద పబ్లిక్ ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను,బాలికలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గడిచిన అక్టోబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ బృందం యువతులకు, విద్యార్థిని విద్యార్థులకు,పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 16- అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,103-హాట్స్పాట్ ల తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు.02- పిటిషన్లు స్వీకరించి,02-ఈ-పెట్టి కేసులు నమోదు చేసిందని,13 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని,13 మందిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిందని తెలిపారు.ఆపద సమయంలో షీ టీమ్ ను సంప్రదించాలంటే 8712670312 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.' షీ' టీమ్ అవగాహన కార్యక్రమాలలో చైల్డ్ మ్యారేజ్,గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, ప్రస్తుతం మహిళల పట్ల జరుగు నేరాలపై,చట్టాలపై,సైబర్ నేరాలపై మానవ అక్రమ రవాణా పై,సెల్ఫ్ డిఫెన్స్,టీ - సేఫ్,డయల్ 100,సోషల్ మీడియాలలో జరుగు నేరాలపై అవగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.

# నిరుద్యోగ భృతిని అమలు చేయాలి

- జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి - డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధం సైదులు




**అచ్చంపేట నవంబర్ 6 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకి ఇచ్చిన నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్ధం సైదులు డిమాండ్ చేశారు. గురువారం నాడు అచ్చంపేట పట్టణంలో సిఐటియు కార్యాలయం పై డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధ%శీ% సైదులు మాట్లాడుతూ పోరాటం త్యాగం పురోభివృద్ధి లక్ష్యంగా దేశంలో యువత సమగ్రఅభివృద్ధితోపాటు నాందిగా నవంబర్ 1 నుండి 7 వరకు తేదీల్లో పంజాబ్ రాష్ట్రంలో లుధియానా జిల్లాల్లో జరిగిన మొదటి మహాసభల్లో డివైఎఫ్ఐ ఏర్పడిందని వారు వెల్లడించారు అప్పటినుండి ఇప్పటివరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ 46 ఏండ్లుగా పోరాటాలు చేస్తుందని వారు అన్నారు. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా యువత శక్తి వినియోగించడం వల్లనే సాధ్యమైందని వారన్నారు మరియు దేశంలోని అనేక సమస్యలపై నిరంతరం పనిచేస్తుందని సైదులు పేర్కొన్నారు. కుల.మత ఉన్మాదులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు మతం పేరుతో జరిగే రాజకీయాలను గట్టిగా వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా దేశంలో పాలిస్తున్న ప్రభుత్వం యువకులకి యువతికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని గుర్తు చేస్తారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు యువతీ యువకులకు కల్పిస్తామని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి ఇచ్చిన హామీలను మర్చిపోయారని వారు విమర్శించారు. ఉపాధి అవకాశాలు కల్పించకుండా మత విభజన చేస్తూ కాలయాపన చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. యువతలో ఉన్న ప్రతిభను బయట తీయడానికి డివైఎఫ్ఐ దేశమంతటా వివిధ కార్యక్రమాలకి శ్రీకారం చుట్టు దేశమంత విస్తరించిందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు గిరిబాబు ఉపాధ్యక్షులు శివ కమిటీ సభ్యులు సంజు సాయి, మల్లేష్ వెంకటేష్, రంజిత్ పాల్గొన్నారు

## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మండల విద్యాధికారి నరసింహ





**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మరియు పీ.ఎం. శ్రీ. వీపనగండ్ల ఎం.ఆర్సి, పాఠశాలను, పి.ఎస్. బీ.సీ కాలనీ మరియు పి.ఎస్. ఎస్సీ కాలనీ పాఠశాలలను మండల విద్యాధికారి నరసింహ గురువారం రోజు సందర్శించారు. అలాగే కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థినిలకు తగు సూచనలు ఇచ్చారు. అలాగే మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉండేటట్లు చూడాలని అన్నారు. అనంతరం పి.ఎస్. వీపనగండ్ల ఎం.ఆర్సి. పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థుల గణిత సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు గణితం పట్ల ఎవరైతే వెనుకబడి ఉన్నారు వారిపైన ప్రత్యేక దృష్టి ఉండేటట్లు ఉపాధ్యాయులకు చూడాలన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్.ఎంలు భాను ప్రకాష్,సాయి లత, కల్పన,అరుణ, మరియు ఉపాధ్యాయులు దేవేందర్, సుస్మిత, మరియు సి.ఆర్పి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి



**నాగర్ కర్నూల్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ శంకర నేత్రాలయ కమిటీ వైద్యశాఖ చెన్నై వారి సౌజన్యంతో ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే కంటి వైద్య శిబిరాన్ని కంటిలో శుక్లాలు ఉన్నవారు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువారం అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ హైదరాబాద్ సోదరులైన అండపల్లి రామకృష్ణారెడ్డి, జలంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగాల మండల కేంద్రానికి సంబంధించిన కంటి శుక్లాలతో బాధపడుతున్న వారు తోపాటు నియోజకవర్గంలోని కంటి శుక్లాలతో కంటి చూపు మందగించిన ప్రజలువారు కూడా ఈ శిబిరంలో పాల్గొనవచ్చు అని. అట్టి వారికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# మూడో స్థానంలో ఉన్న మధుసూదన చారి సీఎంను విమర్శించడం సరికాదు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట నవంబర్ 6 ప్రజాజ్యోతి :** భూపాలపల్లి నియోజక వర్గంలో ప్రజా నిర్ణయంలో మూడో స్థానానికి పడిపోయిన మధుసూదన చారి ప్రజా సంక్షేమానికి పాడుతున్న సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరులో ముందు ఉండాలని ఉద్దేశంతోనే ఎమ్మెల్సీ మధుసూదనాచారి ప్రజా ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలకు ముంపు బాధితులను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించింది వారికి కనబడలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏనాడైనా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించారా, బాధితులను మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్షంగా పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా అంటూ ఏకకాలంలో పెద్ద మొత్తంలో రైతులకు లక్షలలో రుణమాఫీ చేసిన పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. వీటికి ఎమ్మెల్సీ మధుసూదనాచారి సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధికోసం రైతులను వాడుకోవద్దని సూచించారు. వ్యవసాయ అధికారులు సర్వే చేస్తున్నారని, నష్టపోయిన ప్రతి ఎకరానికి నష్టపరిహారం అందిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కౌంట్ డౌన్ ఎప్పుడో స్టార్ట్ అయిందని అతి తక్కువ సమయంలో ఆ పార్టీ కనుమరుగు అవుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రుణమాఫీ, బోనస్ ఇస్తున్నది కనపడకపోవడం విడ్డూరమన్నారు. స్వలాభం కోసం విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి రవీందర్, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, ఆకుతోట సమ్మిరెడ్డి, బాసని రవి, మారపల్లి వరదరాజు, మార్కండేయ వడ్డేపల్లి శ్రీనివాస్, వల పదాసు రాము, వీరన్న, చిరంజీవి, సాంబయ్య పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిందే

- బీసీ రిజర్వేషన్లపై పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరిస్తాం
- బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష
- బీసీ జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06, (ప్రజాజ్యోతి) :** జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం హన్మకొండలో అంబేద్కర్ జంక్షన్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహం వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని, అన్ని రంగాలను శాశిస్తూ, బీసీలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు మాత్రం అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోతున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడితే, మద్దతునిచ్చిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తూ, బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లె పల్లెకు విస్తరించి బిజెపికి తగిన గుణపాఠం చెప్తామన్నారు. దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత రిజర్వేషన్లు లేని వర్గం అంటూ ఏదీ లేదన్నారు. దగాపడ్డ బీసీలు దండు కట్టే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ వెల్లడించారు. డిసెంబర్ మొదటి వారంలో బీసీల చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని, జనవరి 4వ వారంలో లక్ష మందితో వేల వృత్తులు.. కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ రోజు కార్యక్రమంకి లంబాడి హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ మహిళా నాయకురాలు తమ్మేలా శోభరాణి, మాదం పద్మజదేవి, తెల్ల సుగుణ, హైమావతి, కిషోర్ బీసీ జేఏసీ జిల్లా నాయకులు బచ్చు ఆనందం, దాడి రమేష్ యాదవ్, గొట్టే మహేందర్, డా. ఒడితల రాము, తంగళ్లపెల్లి రమేష్, పంజల మధు గౌడ్, జ్ఞానేశ్వర్, రజనీకాంత్, పొన్నం సంపత్, చాగంటి రమేష్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి





**రాయపర్తి నవంబర్ 6 ప్రజాజ్యోతి :** రైతులు ఆర్థికముగ అభివృద్ధి సాధించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వర్ధన పేట వ్యవసాయ మార్కెటు కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జగన్నాథ పెల్లి, జయరాం తండా, సన్నూరు, వెంకటేశ్వర పెల్లి, మురిపిరాల, వాంకుడోత్ తండ, కిష్టాపురం, పోతిరెడ్డి పెల్లి, కాట్ర పెల్లి, బురాన్ పల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు రైతుల తో కలిసి ప్రారంభించినారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నదని వారి జీవితాలలో వెలుగులు నింపడానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందనీ అన్నారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి కోతలు కాగానే రైతులు నేరుగా పీకొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేసుకుని ఆరబెట్టి ఎండించిన ధాన్యాన్ని తీసుకొని రావాలని మాయిస్టర్ 17% లోపూ ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఏ గ్రేడ్ ధాన్యానికి ప్రభుత్వం 2389రూపాయలను అందచేస్తున్నదని అన్నారు. బి గ్రేడ్ ధాన్యానికి 2369 మద్దతు ధర మరియు సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్న రూ. ప్రతి రైతు దళారులు నమ్మి మోసపోవద్దని తమ ధాన్యాన్నీ కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదని ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో ఏ పీ ఎం రవీందర్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, సీనియర్ నాయకులు నంగునూరు అశోకు, రంగారెడ్డి, కాశీనాథం, మరియు మాజీ ప్రజాప్రతినిధులు, మండల ముఖ్యనాయకులు, రైతులు, రైతు అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏటూర్ నాగారం డిగ్రీ గురుకులం విద్యార్థులు ఎంపిక



**ఏటూర్ నాగారం నవంబర్ 06 ప్రజాజ్యోతి :** రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఏటూరు నాగారం డిగ్రీ బాలికల గురుకులం కళాశాల విద్యార్థినిలు మేఘన. కీర్తనలు టీచర్ వెల్ఫేర్ సొసైటీ (ఆర్ టి డబ్ల్యూ ఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో నేటి నుండి జరగబోయే 58వ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ ఖో ఖో పోటీలు జవహర్లాల్ స్టేడియంలో నిర్వహించగా తమ కళాశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచి క్రీడలలో రాణించి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగిందినీ. కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల. పిడి. డి అరుణలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కళాశాల విద్యార్థినిలు మేఘన. కీర్తనలు పాల్గొనడం జరుగుతుందన్నారు.

జిల్లా స్థాయిలో మంచి క్రీడా నైపుణ్య ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్.. వ్యాయామ ఉపాధ్యాయురాలు సిబ్బంది అభినందించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి కళాశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా క్రీడా నైపుణ్య ప్రదర్శించి రాణించాలని . క్రికెట్లో ప్రపంచ కప్ సాధించి మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు అన్నారు. ఆస్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి రాణించాలన్నారు. జాతీయస్థాయిలో క్రీడారంగంలో రాణించిన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది అన్నారు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

# సుడిగాలికి ధ్వంసమైన పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- నలభై ఎకరాల మేర పంట నష్టం అయినట్లు అంచనా
- నేలకొరిగిన వృక్షాలను పరిశీలించిన - జిల్లా కలెక్టర్





**పలిమెల నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం లెంకలగడ్డలో సుడిగాలికి ధ్వంసమైన పంటను గురువారం రోజున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. లెంకలగడ్డ శివారు అటవి ప్రాంతంతో పాటు పంట పొలాలలో మంగళవారం రోజున బారి సుడిగాలి ప్రభావానికి పంటలు సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి పంటలు ధ్వంసం అయ్యాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి పూర్తి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులతో కలిసి నేలకొరిగిన వృక్షాలను పరిశీలించి అటవి ప్రాంతంలో విరిగిన చెట్లను లెక్కించి నివేదిక అందించాలని సూచించారు. చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి అడవుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సునీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసీల్దార్ సునీల్, ఎంపిడిఓ సాయి పవన్ పాలు శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్..

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.. - క్రీడా పోటీలను ప్రారంభించిన - డిఆర్ఓ విజయలక్ష్మి





**రాయపర్తి నవంబర్ 6 ప్రజాజ్యోతి :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి అని డిఆర్వో విజయలక్ష్మి విజయలక్ష్మి అన్నారు. వరంగల్ జిల్లారాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించే 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్ ఓ విద్యా రాణి, డిసిఓ అపర్ణ, స్పోర్ట్స్ ఆఫీసర్ రుక్మని మల్టీ జోనల్ ఆఫీసర్ అలివేలు పాల్గొన్నారు. మల్టీ జోనల్ ఆఫీసర్ అలివేలు ముఖ్య అతిథులకు పాఠశాల బ్యాండ్ బృందం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అబ్బురపరిచాయి. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అదితి డిఆర్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించే క్రీడా పోటీలలో పాల్గొనడం ఎంతో సంతో షంగా ఉందన్నారు. విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. జెడ్ ఓ విద్యారాణి, డిసిఓ అపర్ణ,స్పోర్ట్స్ ఆఫీసర్ రుక్మనిలు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, అమ్మాయిలు అన్ని రంగా లలో ముందుండాలని సూచించారు.



క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిని చేరుకోవాలని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదువుతో పాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని దీనిని విద్యార్థులు సద్వినియోగపరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను హ్యాండ్ బాల్ పోటీలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనం తరం ముఖ్య అతిథులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరితతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన పీడీలు, పీటీలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల చెందిన ప్రిన్సిపాల్స్, రాయపర్తి ఎమ్మార్వో, తదితరులు పాల్గొన్నారు.

# మహిపాల్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా





**పరకాల, నవంబర్ 06, (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం పోచారం గ్రామంలో ఇటీవలే పిడుగుపాటుతో మృతిచెందిన కూస(గోనె) మహిపాల్ కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మహిపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సంఘటన వివరాలు కుటుంబసభ్యులకు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పిడుగు పాటుతో మృతిచెందిన మహిపాల్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే తక్షణ సహాయాన్ని వెంటనే అందేలా చూడాలన్నారు.మృతుడి కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రగతి సింగారంలో పశువైద్య శిభిరం



**శాయంపేట నవంబర్ 6 ప్రజాజ్యోతి :** మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో పోచమ్మ తల్లీ దేవాలయ ఆవరణలో గ్రామంలోని పశువులకు స్థానిక పశు వైద్యాధికారి సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 125 తెల్లజాతి పశువులకు 115 నల్లజాతి జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేసుకొని మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగర్త పడాలని అన్నారు. రాజస్థాన్. గుజరాత్ పశ్చిమ బెంగాల్ లో కేరళ తమిళనాడు లలో పశు సంపద పూర్తిగ లేకుండా నష్టపోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, రవి, సదానందం, రైతులు పెద్దిరెడ్డి. తిరుపతిరెడ్డి దాసరి రాజిరెడ్డి దాసరి, లక్ష్మరెడ్డి చిలుకల, కొమురయ్య పైడీ పెద్దిరెడ్డి, హేమంత్ రెడ్డి తాళ్ల తిరుపతి నవయుగ సొసైటీ డైరెక్టర్ కర్ర ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన సోద



**పరకాల, నవంబర్ 06, (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డుకు చెందిన (న్యూస్ 10 రిపోర్టర్) ప్రముఖ ఫోటోగ్రాఫర్గా సుదీర్ఘకాలం పనిచేసినటువంటి సూదమల్ల శ్రీనివాస్ ఏడాది కాలం నుండి అనారోగ్యంతో బాధ పడుతూ ఎంజిఎంలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. గురువారం వారి పార్థివ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించి, వారి అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ వారితోపాటు సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, నాయకులు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డెయిరీకి అనుమతుల ప్రక్రియ వేగవంతం చేయాలి

- త్వరలో నడికూడ, పరకాలలో బ్రాంచ్ మిల్క్ సెంటర్ల ఏర్పాటు
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06, (ప్రజాజ్యోతి) :** పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన హనుమకొండ కలెక్టరేట్లో జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి వివిధ శాఖల అధికారులతో, మహిళా డెయిరీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా డెయిరీకి బైలాస్ను త్వరగా సిద్ధం చేయాలని, గ్రామాల నుండి పాలు సేకరణ నుంచి విక్రయాల వరకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. త్వరలోనే నడికూడ, పరకాలలో బ్రాంచ్ మిల్క్ సెంటర్లను ఏర్పాటు చేసి పాలు, పాల ఉత్పత్తుల విక్రయాలు ప్రారంభిస్తామని వెల్లడించారు.కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సభ్యత్వం ఉన్న మహిళల ఆధార్ వివరాలు, ఫీజుబిలిటీ రిపోర్ట్ త్వరగా సమర్పించాలని, డెయిరీ నిర్వహణ బాధ్యతలను మహిళలే చేపట్టాలని సూచించారు. డెయిరీ కోసం అవసరమైన మూడు వేల జంతువుల లభ్యతపై వివరాలు రెండు రోజుల్లో సమర్పించాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, మహిళా డెయిరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ చేయాలి

- ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్





**పరకాల, నవంబర్ 06,(ప్రజా జ్యోతి):** జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పరకాల అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకుని బీసీలను అణగదొక్కుతున్నాయని విమర్శించారు. బీసీలు ఇక మౌనం వహించబోరని, కేంద్రం స్పందించకపోతే పల్లె పల్లెకు ఉద్యమాన్ని విస్తరించి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. డిసెంబర్ మొదటి వారంలో చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి నిర్వహించనున్నట్లు, జనవరి చివరి వారంలో హైదరాబాద్లో వేల వృత్తులు. కోట్ల గొంతులు పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ మౌన దీక్షకు మాల మహానాడు, ఎస్సీ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క రఘపతి గౌడ్, ఏకు రాజు, అమ్మబడి శ్రీనివాస్, ఏకు సుధాకర్, మచ్చ పోషలు, దండ్రే శంకర్, రవీందర్ రాజు, పరమేష్, బొచ్చు బాబు, మనిగంటి రమేష్, గుడికందుల సాంబయ్య, దూలం వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

ఇరానీ టీ స్టాల్‌ను ప్రారంభించిన వేమన్ రెడ్డి

కొండమల్లేపల్లి,నవంబర్6, (ప్రజాజ్యోతి) : నేటి యువత చదువుతో పాటు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి అన్నారు. గురువారం టౌన్ కేంద్రంలోని సాగర్ రోడ్ సెంట్రల్ బ్యాంక్





ఎదురుగా నూతనంగా నెలకొల్పిన ఇరానీ టీ స్టాల్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వేమన్ రెడ్డి మాట్లాడుతు యువత ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉన్న అవకాశాలను మాత్రమే కాకుండా, స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల ద్వారా కూడా ఎదగాలని సూచించారు. ఆర్థికంగా బలపడితేనే కుటుంబంతో పాటు సమాజానికి కూడా ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. యువత ప్రతిభ ఉన్న చోట ఉపాధి అవకాశాలు స్వయంగా వస్తాయని తెలిపారు.కార్యక్రమంలో మున్నూరు కాపు నియోజకవర్గ ఇన్చార్జ్ కోట్ల జగదీష్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు కైసర్ ఖాన్, మాజీ వార్డ్ సభ్యులు బొడిగె శంకర్ గౌడ్, రైతు సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాసులు, పార్టీ నాయకులు బక్కులు, ఉపేందర్ రెడ్డి, తోటపల్లి వెంకటయ్య, అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజుల పై సబ్ కలెక్టర్ కు బిజెపి నాయకుల వినతి

మిర్యాలగూడ,నవంబర్ 06,( ప్రజాజ్యోతి ): పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని గురువారం బిజెపి నాయకులు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి వన్ టౌన్ అధ్యక్ష, కార్యదర్శు లు బంటు గిరి, కొంగరి వెంకటరమణ లు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు



రియంబర్స్మెంట్ 9,000 కోట్ల రూపాయల బకాయిలను ఈ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయకుండా విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాల ప్రాణాలతోటి చెలగాటమాడుతుందన్నారు. స్కాలర్షిప్ ప్రభుత్వాల బిక్ష కాదని అది విద్యార్థుల హక్కు అని ఈ అసమర్థ ప్రభుత్వం ఇకనైనా అలసత్వం వీడి తక్షణమే స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మూల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు బంటు సైదులు,రేపాల పురుషోత్తం రెడ్డి, ఎడ్ల రమేష్,పులి విద్యాసాగర్, బొట్టు సోములు,పరంగి శ్యామ్,పగిళ్ళ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సంచులు పంపిణీ

అనంతగిరి ,నవంబర్ 06 (ప్రజాజ్యోతి): మండలంలోని బొజ్జగూడెం తండా గ్రామంలోనీ రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేపట్టిన రేషన్ సంచులను కాంగ్రెస్



గ్రామ శాఖ అధ్యక్షుడు ధారావత్ సైదులు,కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారావత్ రాజీవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యంతో పాటు జానపనారా చేతి సంచులు పంపిణి చేయడం సంతోషకరమని అన్నారు. ఒక్క రేషన్ కార్డుపై 25 కిలోల వరకు బియ్యం తీసుకొని వెళ్లే విధంగా వీటిని రూపొందిచారని పంపిణీలో పేర్కొన్నారు.లబ్ధిదారులకు ఇచ్చే సన్నబియ్యంతో పాటు పర్యావరణహిత సంచులు అందిచడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.ప్రజా ప్రభుత్వం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలు నిరుపేదల సంక్షేమం కోసమే పని చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఖ్యాతిని ప్రపంచానికి చాటాలి: గుడిపాటి సైదులు

**తుంగతుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రారంభమైన 11 వ జోనల్ గేమ్స్ అండ్‌స్పోర్ట్స్ మీట్**

**9 పాఠశాలల నుంచి పాల్గొన్న 765 మంది విద్యార్థినులు.. మార్చ్ ఫాస్ట్, నృత్యాలతో అలరించిన విద్యార్థినిలు**

**తుంగతుర్తి, నవంబర్ 6,(ప్రజా జ్యోతి):** క్రీడలు జాతీయ సమైక్యతాభావాన్ని పెంచుతాయని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసీసీబీ డైరెక్టర్ తుంగతుర్తి



సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో మూడు రోజులపాటు జరగనున్న 11 వ జోనల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను గురువారం ముఖ్య అతిథి జోనల్ అధికారిని అరుణ కుమారి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి వెలిగించి..జాతీయ పతకాన్ని ఆవిష్కరించి క్రీడల జ్యోతిని వెలిగించి, గాలిలోకి బెలూన్లను వదిలారు. విద్యార్థినుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని.. ఇందుకోసం ప్రభుత్వం ప్రతి విద్యార్థి



ఏడాదికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదన్నారు. రాష్ట్రం ఎడ్యుకేషన్ హబ్ గా మారిందని కొనియాడారు. క్రీడల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వివిధ రకాల పోటీల్లో ప్రోత్సహిస్తున్నదన్నారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు మూడు రోజులపాటు పౌష్టికాహారం, పండ్లు, మాంసాహారం అందించడం జరుగుతుందన్నారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ గెలువరని.. ఓటమిని గెలుపుగా స్వీకరించి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.గురుకులాల ఖ్యాతిని ప్రపంచానికి చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల డిసిఓ జె. శోభారాణి, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,తహసిల్దార్ దయానందం, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్,ప్రగతిశీల తల్లిదండ్రుల





కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య, పాఠశాల కమిటీ అధ్యక్షుడు పోలేపాక రామచంద్రు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య, వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడా లో రాణించాలి

విద్యార్థులు దృఢమైన సంకల్పంతో తన తల్లిదండ్రుల ఆశయాలను చేరుకోవాలి

పాఠశాల పూర్వ విద్యార్థి సిఐ శ్రావణ్ కుమార్

**నాగార్జునసాగర్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు



క్రీడల్లో రాణించలి ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి పట్టుదల అత్యంత అవసరమని పాఠశాల పూర్వ విద్యార్థి సీఐ శ్రావణ్ కుమార్ అన్నారు,గురువారం నాగార్జున సాగర్ గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ అధ్యక్షతన ఎంజెపి సొసైటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు,గురువారం జిల్లాస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించేందు కు ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ పూర్వ విద్యార్థులు సీఐ శ్రావణ్ కుమార్,నావ సొసైటీ సెక్రెటరీ శివాజీ రాజ్,నాగార్జున సాగర్ నాట్కో ఫార్మా ప్లాంట్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి,పాల్గొన్నారు, ముందుగా క్రీడాకారుల విద్యార్థులు ముఖ్య అతిథులకు మార్చ్‌ఫాస్ట్ వందనం సమర్పించారు,ఆ తరువాత పాఠశాల పూర్వ విద్యార్థులు శ్రావణ్ కుమార్,శివాజీ రాజ్,నాట్కో ఫార్మా చంద్రశేఖర్ రెడ్డి,లతో కలిసి ప్రిన్సిపల్ రవికుమార్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు,అనంతరం క్రీడా ప్రాంగణంలో ఏర్పాటుచేసి రిబ్బన్ను కట్ చేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సిఐ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు క్రీడల్లో రాణించలి ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి పట్టుదలతో రాణిస్తే తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావచ్చని తెలిపారు. అలాగే నేను చదువుకున్న పాఠశాలకు ముఖ్యఅతిథిగా రావడం అత్యంత గర్వకారంగా ఉందని ఆయన పేర్కొన్నారు, అలాగే పూర్వ విద్యార్థుల తరపున పాఠశాలలో మౌలిక సదుపాయాలను అందించేందుకు మా వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తినితో దేశ కీర్తి ప్రతిష్టలను నిలిపేందుకు మన గురుకుల పాఠశాల విద్యార్థులు కృషి చెయ్యాలి క్రమశిక్షణతో క్రీడలు,చదువుల్లో అడుగులు వేయడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు



అధిరోహించవచ్చున్నారు. క్రీడా స్ఫూర్తితో మీ తల్లితండ్రుల ఆశయాలను చేరుకోవాలి,అని అన్నారు, ఈ ఏడాది జిల్లా స్థాయి క్రీడా పోటీలు మన నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలో నిర్వహించడం చాలా సంతోషకరం,మన పాఠశాలలో ఇంత అద్భుతంగా క్రీడా పోటీలు నిర్వహించేందుకు సహకరించిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు, అభినందనలు తెలిపారు,ఈ క్రీడా పోటీలలో పాల్గొంటున్న,వివిధ పాఠశాలల విద్యార్థుల వివరాలు,నాగార్జునసాగర్,తిరుమలగిరి (సాగర్)అనంతరామం, ఆత్మకూర్, అవంతిపురం,చిలుకూరు,కంగల్, కొలిముంతల పహాడ్, మునుగోడు, మూసి,నాగారం, నార్కెట్పల్లి, నేరేడుచర్ల, పోచంపల్లి, రాజాపేట, సూర్యాపేట, విద్యార్థులు, 6నుంచి 13వ తేదీ వరకు అండర్ 14 అండర్ 17విభాగాలలోని జిల్లా స్థాయిలో క్రీడా పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో, పీడీలు, జ్యోతి, అరుణ, పిఈ టీ,నర్సింహా, ఏ,టీ,పి,సంతోష్, శరీత, డిప్యుటీ వార్డెన్, అజేయ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షన్ దోపిడీకి పాల్పడ్డ పోస్ట్మాన్ లబ్ధిదారుల ఆగ్రహం

**కొండమల్లేపల్లి, నవంబర్ 6( ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని దేవరోని తండాలో వృద్ధుల కడుపు నింపే పింఛన్ల మీద పోస్ట్మాన్ అక్రమాలు చేస్తున్నాడని లబ్ధిదారులు బహిరంగంగా ఆరోపించారు. ప్రభుత్వంచే ప్రతి నెలా అందే పింఛన్లను దేవరోని తండాకు





చెందిన పోస్ట్మాన్ జహంగీర్ ప్రతి నెల ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి మాత్రమే అందిస్తూ, అందులోను రెండు నెలల పింఛన్ మాత్రమే ఇవ్వడం, మిగతా ఒక నెల పింఛన్ ఇవ్వకపోవడంపై తండావాసులు మండిపడ్డారు.వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మాకు రావలసిన పింఛన్లను దోచుకుంటే ఎలా ప్రభుత్వమే ఇచ్చిన హక్కును ఇలా దోపిడీ చేయడం నేరం కాదా అంటూ తండాల్లో ఒక యువకుడికి చెప్పగా యువకుడు నేరుగా నలగొండ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. వెంటనే కలెక్టర్ ఫిర్యాదు స్వీకరించి మల్లేపల్లి ఎంపీడీవోకు విచారణ ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మల్లేపల్లి ఎంపీడీవో దేవరోని తండకు సందర్శించి అక్కడ పోస్ట్ మాన్ ని పిలిపించి అక్కడే లబ్ధిదారుల ముందు విచారణ చేపట్టారు.విచారణ సమయంలో పోస్ట్మాన్ నేను సక్రమంగానే ఇస్తున్నాను అని చెప్పడంతో, అక్కడే ఉన్న లబ్ధిదారులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.అబద్ధాలు ఆపండి%Ō% మూడు నెలలకు రెండు నెలల డబ్బు ఇస్తూ ఒక నెల పింఛన్ మింగేస్తున్నది మీరే అంటూ ప్రత్యక్షంగా ప్రశ్నించారు.మాకు రావలసిన ప్రతీ పైసా తిరిగి ఇవ్వాలి అని పోస్ట్ మాన్ పై మండిపడ్డారు. ఇలాంటి పోస్ట్మాన్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే మాకు ఈ పోస్ట్ మాన్ ని కాకుండా వేరే పోస్ట్మాన్ ని పంపాలని లబ్ధిదారులు అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై విచారణ చేపట్టిన మల్లేపల్లి ఎంపీడీవో ఈ ఘటనపై పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి

**కోదాడ టౌన్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి):** ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి డిమాండ్ చేశారు. స్థానిక లాల్ బంగ్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో డి రవి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు అండదండగా ఉంటామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలలు గడుస్తున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం దేనికి నిదర్శనం అని వారు ప్రశ్నించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల గురించి చూసి చూడనట్లు వివరించడం మూలంగా విద్యార్థులు యువకులు కలిసి టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు నేడు అదే విధానాలు



కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థి యువకులు కలిసి రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. విద్యార్థులకు రావాల్సినటువంటి 8200 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలు, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల ఉద్యమాల మూలంగా దసరా, దీపావళి సందర్భంగా కొత్త బడ్జెట్ విడుదల చేస్తామని చెప్పి యాజమాన్యాలను మభ్యపెట్టిన ప్రభుత్వం నేటి వరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించటం అంటే విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యా సంస్థలు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) పూర్తి మద్దతు తెలియజేసి ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## లింగమంతుల స్వామి ఆలయం లో 3వేల మందికి అన్నదానం

**మిర్యాలగూడ, నవంబర్ 06,( ప్రజాజ్యోతి ):** పవిత్ర కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం



మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో లింగమంతుల స్వామి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు ప్రజల సహకారంతో కాంగ్రెస్ ఇంచార్జ్ ఆంగోత్ చక్రి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,కవిత దంపతులు ప్రత్యేకంగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం 3000 మందికి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంగ్రాచులేషన్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, చక్రి యువసేన సభ్యులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రపంచ కప్ విజయం
# భారత కుమార్తెలకు స్వర్ణయుగ ఆరంభం



**గాంధారి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి)** ప్రపంచ కప్ విజయం దేశంలో మహిళా క్రీడలకు స్వర్ణయుగంగా నిలిచింది. భారత మహిళా జట్టు ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం ద్వారా దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయం రాసింది. ఈ విజయం క్రీడలకు మాత్రమే కాకుండా భారతీయ సమాజానికి కూడా గర్వకారణమైంది.నిజామాబాద్ పి.ఈ.ఎఫ్.ఐ కోఆర్డినేటర్, పీహెచ్‌డీ స్కాలర్ మరియు క్రీడల ప్రోత్సాహక రంగంలో చురుకైన వ్యక్తి లక్ష్మణ్ రాథోడ్ మాట్లాడుతూ %-% "ఒక కుమార్తె తండ్రిగా, అనేక మంది మహిళా అథ్లెట్లకు గురువుగా ఈ విజయం నాకు అపార గర్వకారణం. ఇది దేశంలోని ప్రతి కుమార్తెలకు ప్రేరణ. అవకాశం, వనరులు, విశ్వాసం ఇచ్చినప్పుడు భారతదేశపు ఆడబిడ్డలు ప్రతి పరిమితిని అధిగమించగలరని ఈ విజయం రుజువు చేసింది" అని అన్నారు.మహిళల క్రీడా రంగం ఇకపైనా ప్రేక్షకుల స్థాయిలో నిలిచిపోకుండా, మార్పుకు చోదక శక్తిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆసియా మహిళా జట్టు ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం ఇదే మొదటిసారి కావడం విశేషమని పేర్కొన్నారు.ఈ విజయంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నిర్భయ నాయకత్వం, స్మృతి మంధాన నిలకడ, యువ క్రీడాకారిణుల ఆత్మవిశ్వాసం ప్రధాన పాత్ర పోషించాయని తెలిపారు. సెమీఫైనల్లో జెమిమా రోడ్రిగ్స్ అద్భుతమైన 125 పరుగులు, దీప్తి శర్మ దూకుడు బౌలింగ్, అమంజోత్ కౌర్ శక్తివంతమైన బ్యాటింగ్ జట్టుకు ఉత్సాహం నింపాయని రాథోడ్ అన్నారు.లీగ్ దశలో మూడు పరాజయాల తర్వాత కూడా అద్భుత పునరాగమనం చేసి టైటిల్‌ను గెలుచుకోవడం టీమ్ ఇండియాకు చారిత్రాత్మక ఘట్టమని ఆయన పేర్కొన్నారు. ఈ విజయం మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామి, అంజుమ్ చోప్రా వంటి దిగ్గజ క్రీడాకారిణుల కృషికి గౌరవ సూచకమని తెలిపారు.మహిళల క్రికెట్ ఇప్పుడు ప్రజాదరణకు మాత్రమే కాదు, గౌరవం మరియు గర్వానికి చిహ్నంగా నిలిచిందని రాథోడ్ అభిప్రాయపడ్డారు. క్రీడలలో లింగ సమానత్వాన్ని మరింతగా బలపరచాల్సిన సమయం వచ్చిందని, ప్రతి కుమార్తె ఇప్పుడు ఒక ఛాంపియన్ అని అన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి



**నాగిరెడ్డిపేట్,నవంబర్6(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో మంజూరైన లబ్దిదారులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి చేసినట్లు మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లోని 9మంది లబ్ధిదారులకు 2 లక్షల 64 వేల 500 వందల రూపాయలు చెక్కులను బాధిత కుటుంబాలకు ఆయా గ్రామాల నాయకులు ఇంటిఇంటికి వెళ్లి పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,నాయకులు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎర్గట్ల విద్యార్థిని ఎంపిక



**మోర్తాడ్ నవంబర్ 6( ప్రజా జ్యోతి )** ఎస్జిఎఫ్ అండర్17 బాలికల కబడ్డీ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్కాల్లో నిర్వహించిన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడాకారులను ఎంపిక చేసి ఉమ్మడి నిజాంబాద్ జిల్లా పోటీలకు ఎంపిక చేశారు. కామారెడ్డిలో జరిగిన ఈ కబడ్డీ పోటీల్లో చక్కని ఆట తీరును ప్రదర్శించిన ఏర్గట్ల ఉన్నత పాఠశాలలకు చెందిన పదవ తరగతివిద్యార్థిని రేండ్ల రవీనా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు విద్యార్థిని రవీనాను పిడి జ్యోతి ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి ఉపాధ్యాయులు మునిరుద్దీన్ ప్రసాద్ రాజశేఖర్ సమిత ఎస్ శ్రీనివాస్ విజయ్ కుమార్ రాజేందర్ రాజనర్సయ్య తాడూరి గంగాధర్ ప్రవీణ్ శర్మ కే శ్రీనివాస్ ట్వింకిల్ కుమార్ నరేష్ కే గంగామోహన్ కోమలి రిషిక కృష్ణవేణి సిఆర్పిలు గంగాప్రసాద్ మహేందర్ అభినందించారు.



## పాలెంలో వ్యాసరచన పోటీలో విద్యార్థులకు బహుమతులు



**మోర్తాడ్ నవంబర్ 6(ప్రజాజ్యోతి)** మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాసరచన ఉపన్యాసం పోటీలను బుధవారం నిర్వహించారు ఈ పోటీలలో పాలెం ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థి జైనబ్ ఫాతిమా వ్యాసవచనలు మొదటి బహుమతి గెలుపొందినట్లు అలాగే అస్త బేగం ఉపన్యాస పోటీలో మూడవ బహుమతి గెలిచినందున ఆ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి వేణుగోపాలరావు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్ కుమార్ రాజేందర్ జయశ్రీ త్రివేణి రాజేశ్వరి లచ్చయ్య సైఫ్అతా పాల్గొన్నారు.

## రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు
## ఎంపికైన సిరికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 6 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రగ్బీ అండర్ 17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పిడి అబ్బయ్య గురువారం తెలిపారు. నవంబర్ 4న కామారెడ్డి లో జిల్లా స్థాయి రగ్బీ అండర్ 17 సెలక్షన్ లో సిరికొండ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరచిన జి మని చరణ్, స్పందన, లహరి, దీపిక ప్రణవి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 22 11 2025 మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో పాల్గొనున్నారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎదగాలని ప్రధాన ఉపాధ్యాయుడు సతీష్ గౌడ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు సతీష్ గౌడ్ పిడి అబ్బయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి
## షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





**భిక్కనూరు నవంబర్ 6 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు పట్టణంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. 34 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ వో సునీత, ఆర్ ఐ బాలయ్య పంచాయతీ సెక్రెటరీ మహేష్ గౌడ్,బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పర్ రమేష్, నరేందర్ రెడ్డి,యాదగిరి గౌడ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి
## మండలంలో పశువైద్య శిబిరం



**గాంధారి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం పిస్కూల్ గుట్ట తండాలో గురువారం మండల పశువైద్యాధికారి వేణు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వాతావరణ మార్పుల వల్ల పశువులు రోగాల బారిన పడకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాలు ఓస్ మట్టారెడ్డి, గోపాలమిత్ర రాములు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్‌రావు
## తండ్రి దశదిన కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నేతలు



**గాంధారి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ నార్సింగిలోని ఓం కన్వెన్షన్‌లో గురువారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి శ్రీ సత్యనారాయణ రావు తన్నీరు గారి దశదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధారి మండల మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హరలే తానాజీ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా తానాజీ రావు మాట్లాడుతూ, సత్యనారాయణ రావు గారు సామాజిక సేవకుడిగా అందరికీ ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో హరీష్ రావు ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధారి మాజీ ఎంపీపీ శివాజీ రావు, తాజా మాజీ ఎంపీపీ బలరాం నాయక్, వైస్ ఎంపీపీ భజన్ లాల్, మేడిపల్లి మాజీ సర్పంచ్ నారాయణ, గండివేట్ మాజీ సర్పంచ్ ఫారూఖ్, సీతాయిపల్లి గంగాధర్, పండిత్, శివరాజులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గాంధారికి ఎమ్మెల్యే
## మదన్ మోహన్, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ రాక





**గాంధారి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని సర్వాపూర్ గ్రామానికి నేడు మధ్యాహ్నం 1 గంటకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ విచ్చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ రామ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, యువకాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, ఎంవైఎఫ్ నాయకులు, అభిమానులు, రైతులు పాల్గొననున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ , "మన బిడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఎమ్మెల్యే మదన్ మోహన్, ప్రజా సేవకుడైన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ రాకతో మండల ప్రజల్లో ఉత్సాహం నెలకొంది" అని పేర్కొన్నారు.

## పోక్సో కేసులో
# నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

- 30,000 జరిమానా విధింపు - చిన్నారులపై దారుణాలకు తావులేదు - చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు
- నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 6. (ప్రజాజ్యోతి)** 2022 సెప్టెంబర్ 18న స్కూల్‌కు సెలవు ఉండగా బాధితురాలు ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో, అదే మండలంలోని ఫత్లాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు యగు జల్దేవార్ శ్రీనివాస్ (తండ్రి, బాలుగౌండ) "ఇటు రా" అంటూ పిలిచి బాలికను అతని ఇంట్లోకి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించగా, బాలిక బయపడి గట్టిగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్న నానమ్మ వచ్చి తలపులు గట్టిగా కొట్టగా, నిందితుడు బాధితురాలిని బెదిరిస్తూ జరిగిన విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని పారిపోయాడు. తరువాత సాయంత్రం తల్లిదండ్రులు వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చినప్పుడు బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా, 2022 సెప్టెంబర్ 19న బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పరిశోధనలో భాగంగా కుటుంబ సభ్యులను, గ్రామస్తులు విచారించి జల్దేవార్ శ్రీనివాస్ (తండ్రి,బాలుగౌండ)ని నేరస్తునిగా గుర్తించి పోక్సో చట్టం కింద అరెస్ట్ చేశారు. ఇట్టి విషయములో సాక్షులను విచారించి, సరైన సాక్ష్యాలను సేకరించి నేరస్తుడిపై కోర్టులో పోక్సో కేసులో అభియోగ పత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి సిహెచ్. వి ఆర్ఆర్ వర ప్రసాద్ , నిందితుడిపై ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ₹30,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.ఈ కేసును సరైన పద్ధతిలో విచారించిన అప్పటి బిచ్కుంద ఎస్హెచ్ఓ కె. శ్రీధర్ రెడ్డి, పోలీస్ తరపున వాదనలు వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శేషు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్ హెచ్ ఓ ఏ. మోహన్ రెడ్డి , కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ కె, శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# జిల్లాలో 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసాం..
## - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్



**నాగిరెడ్డిపేట్, నవంబర్6(ప్రజాజ్యోతి):** జిల్లాలో 1లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యానికి గాను గురువారం వరకు 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు.గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలోని కొనుగోలు కేంద్రాలతో పాటు,మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్బంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఒక ఎకరా స్థలంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.జిల్లాలో 3393 మంది రైతుల నుంచి 2లక్షల ఏడు వేల 276 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించామని ఇందులో 2లక్షల 95 క్వింటాళ్ల ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించి 1769 మంది రైతుల ఖాతాలో 23 కోట్ల 52 లక్షల నగదు జమచేశామని ఆయన తెలిపారు.కొనొగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసిన వెంటనే రైతుల రిజిస్ట్రేషన్ ను త్వరిగతిక పూర్తి చేసి ట్యాబ్ ఎంట్రీ నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు.ట్యాబ్ ఎంట్రీ పూర్తవ్వగానే 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ అవుతాయని తెలిపారు.రైతుల అధైర్య పడవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరలు పొందాలని దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు.ధర్మారెడ్డి గ్రామంలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన కొనొగోలు కేంద్రంలో జిల్లాలోనే మొదటగా రైతుల ఖాతాలో డబ్బు జమకావడంతో సీసీ దత్తుని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు,డీపీఎం సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు కోసం మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



**కొమురవెల్లి, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు కొమ్ముూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గంగారెను చెట్టుకు ముడుపు కట్టారు. 50 వేల మెజారిటీతో నవీన్ యాదవ్ విజయం సాధించాలని కోరుకున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ముడుపు విప్పి దేవాలయ అభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ గౌడ్, వజ్రోజు శంకరాచారి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరపుల రాజు, సెక్రటరీలు ఉప్పల వంశీ, యేనిశెట్టి కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కొయ్యడ ప్రశాంత్, గంధమాల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**సిద్దిపేట రూరల్ , నవంబర్ 06, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని సిద్దిపేట జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిద్దిపేటలో మౌన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ ప్రకారం అఖిలపక్ష ప్రతినిధులను ఢిల్లీకి తీసుకువెళ్ళాలని కోరుతున్నామన్నారు. ఈ నెల 18న జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టేలా పార్లమెంట్ సభ్యులు చర్చించాల్సిందిగా వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. త్వరలో అఖిలపక్ష పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కంకటి నవీన్ గౌడ్, బత్తుల చంద్రం, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, నెమలి సుభాష్ గౌడ్, కొత్వాల్ యాద నరేందర్ నాయిబ్రాహ్మణ, కాముని నగేష్, గట్టు నర్సింలు, ఆకుల ప్రశాంత్, వల్లెపు పవన్, గజాబింకర్ శ్రీనివాస్, గుడిసె ప్రభు, మాచవరం మహేందర్, సతీష్ నాయిబ్రాహ్మణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల్లో ఆదరణ పొందుతున్న
## బిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు

– నిరుపేదలకు అండగా నిలుస్తున్న బొంగు రాజేందర్ రెడ్డి
– వివాహ సహాయాలు, విద్యా సామగ్రి, క్రీడా కిట్ల పంపిణీతో స్ఫూర్తిగా మారిన యువ సేవకుడు



**కొమురవెల్లి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి):** మండలంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆర్థిక సహాయం అందించడంలో ముందంజలో ఉన్న బి.ఆర్.ఆర్. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొంగు రాజేందర్ రెడ్డి ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు మరణించినప్పుడు, ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. అలాగే, నిరుపేద కుటుంబాల ఆడపిల్లల వివాహాల కోసం పుస్తె మట్టెలు అందజేస్తూ సమాజానికి మద్దతుగా నిలుస్తున్నారు. యువత క్రీడారంగంలో ముందుకు రావాలనే ఉద్దేశంతో వారికి అవసరమైన క్రీడా కిట్లను ప్రతి గ్రామంలో పంపిణీ చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, బట్టలు పంపిణీ చేసి పిల్లల్లో ఆనందం నింపారు. ఇప్పటివరకు ఎలాంటి రాజకీయ పదవులు పొందకపోయినా, ప్రజా సేవే తన ధ్యేయమని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

– మిట్టపల్లి పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్





**సిద్దిపేట అర్బన్ నవంబర్6 (ప్రజాజ్యోతి)** మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మిట్టపల్లి పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో తుఫాను వల్ల నష్టపోయిన రైతుల వరి చేన్ల ను ఏఈఓ పవన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను వల్ల రైతుల వరి చేన్లు నేలకొరిగి నష్టపోయారు అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి మొంథా తుఫాను వల్ల వరి చేన్లు నేలకొరిగి ధాన్యం మొలకెత్తి రైతులకు కష్టాలు మిగిల్చిందన్నారు. ప్రభుత్వం స్పందించి మొంథా తుఫాన్ తో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామ రైతులు వరికోలు నారాయణ, ఎల్లయ్య, బాస బాబు, సంతోష్, నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి సాఫ్ట్
## బాల్ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థులు



**నంగునూరు, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):-** రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గట్ల మల్యాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన బి.షణ్ముఖ ప్రియ, బి.హరిణి ప్రియ, బి.అఖిల, బి.అశ్విని, ఎం.వైష్ణవి ఈ నెల రెండవ తేదీన సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని సెంట్ మేరీస్ హైస్కూల్లో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ సాఫ్ట్ బాల్ బాలికల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచారు. దీంతో విరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వీరు ఈ విద్యార్థులు ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జగిత్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రమేశ్ తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీడీ రాజ్ కుమార్ ను, రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను ఆప్ కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎస్సీ కార్పొరేషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలి



**సిద్దిపేట, నవంబర్ 06,(ప్రజాజ్యోతి) :**ఎస్సీ యువతకు స్వయం ఉపాధి, చిన్న వ్యాపార రుణాలు, ఆర్థిక స్వావలంబన అందించేందుకు కార్పొరేషన్ నోటిఫికేషన్ అత్యవసరమని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండపలకల సంపత్ స్పష్టం చేశారు. సిద్దిపేటలో ఆధ్వర్యంలో బీఎస్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎస్సీ సమాజానికి చెందిన నిరుద్యోగ యువత, విద్యావంతులు, చిన్న వ్యాపారులు వేలాదిగా అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. 2021లో గత ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ నోటిఫికేషన్ అనంతరం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచినా కొత్త నోటిఫికేషన్ విడుదల చేయలేదని వారు తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ఎస్సీ యువత భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ, వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే, బీఎస్పీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ పంగ బాబు, కోశాధికారి కర్రె హరికిరణ్, మండల అధ్యక్షులు లింగం, చిట్యాల శ్రీనివాస్, ఎనగందుల శంకర్, నాయకులు మైల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### నవంబర్ 10 నుండి 15 వరకు
## పదోతరగతి అర్ధ వార్షిక పరీక్షలు

– కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

**వెల్దుర్తి ప్రజా జ్యోతి నవంబర్ 06** వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతీ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం మరియు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో అర్ధ వార్షిక పరీక్షలు సోమవారం10 నవంబర్ నుండి 15 నవంబర్ శనివారం వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు అందరూ హాజరై పరీక్షలు రాయాలిని, వార్షిక పరీక్ష ఫీజు 14 నవంబర్ చివరి తేదీ కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విధార్థులు అందరూ స్కాలర్ షిప్ ఆన్లైన్ లో అప్లై చేసి జీరాక్స్ పేపర్స్ కాలేజీలో అందజేయాలని ఈ సందర్భంగా తెలిపారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను ఆభ్యసించాలి

– తొగుట సిఐ ఎస్కే లతీఫ్
– తొగుట మండలం కాన్గల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై అవగాహన సదస్స





**తొగుట నవంబర్ 06,(ప్రజాజ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను ఆభ్యసించాలని తొగుట సిఐ ఎస్.కే. లతీఫ్ విద్యార్థులకు సూచించారు. తొగుట మండలం కాన్గల్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాలపై గురువారం తొగుట సిఐ లతీఫ్, ఎస్ ఐ రవికాంత్, గజ్వేల్ షీటీమ్ బృందంతో కలిసి అవగాహన కల్పించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల విద్యార్థులకు ఎన్ని నష్టాలు కలుగుతాయని, విద్యార్థి దశనుండే క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలనీ సూచించారు. ఏదైనా సంఘటన జరిగితే మౌనం వీడి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు అందరు కలిసిమెలిసి ఉండాలని ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, ఎంచుకొన్న లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. విద్యార్థినిలు ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్ లు అవసరం ఉన్న మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే తెలుపవద్దని, విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667434 కు కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని, అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని, మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని, చదువు ఉంటే మంచి స్థానంలో ఉంటారని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మధు , గజ్వేల్ షీ టీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుళ్లు మహేందర్ రెడ్డి, మహేష్ , ఆంజనేయులు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్య కీలకమైనది





**నంగునూరు, నవంబరు 6 (ప్రజా జ్యోతి):-** విద్యార్థి దశలో ఇంటర్ విద్య చాలా కీలకమైనదని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డీఐఈవో) రవీందర్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్లో బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గురువారం నాడు నంగునూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, అక్కెనపల్లి మోడల్ స్కూల్, నర్మెట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం డీఐఈవో రవీందర్ రెడ్డి తనిఖీ చేశారు. ఆయా కళాశాలల్లో రికార్డులను, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు బాగా ప్రిపేర్ కావాలని చెప్పారు. విద్యార్థులు 100 శాతం కళాశాలకు హాజరు అయ్యేలా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ ఆదేశాల మేరకు కళాశాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల అకాడమిక్ కార్యక్రమాలతో పాటు, విద్యార్థులు పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారు అనే అంశంపై ప్రత్యేక దృష్టి నిలిపినట్లు తెలిపారు. విద్యార్థులు శత శాతం తరగతులకు హాజరయ్యే విధంగా వారిలో ప్రోత్సాహం నింపేందుకు తనిఖీ చేపట్టామని చెప్పారు. కళాశాలల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.56 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. వీటిలో నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.14 లక్షల నిధులను కేటాయించారని అన్నారు ఈ కార్యక్రమంలో నంగునూరు జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు శివకోటి, అక్కనపల్లి మోడల్ స్కూల్ ప్రధానాచార్యుడు జానయ్య, నర్మెట కేజీబీవీ ఎస్ఓ పద్మ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలుపై షరతులు ఎత్తివేయాలి: సిపిఎం డిమాండ్



**కొమురవెల్లి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి):** కపాస్ కిసాన్ యాప్‌ను రద్దు చేసి, ఎలాంటి షరతులు లేకుండా సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రోజు సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల చవితితల్లి ప్రేమ చూపుతోందని విమర్శించారు. రాష్ట్రంలో భారీ వర్షాల వలన పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులు లక్షల్లో పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ కారణంగా రైతులు పత్తి అమ్మడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నెట్ లేదు, సర్వర్ డౌన్ అనే కారణాలతో సీసీఐ కేంద్రాల్లో గంటలకొద్దీ రైతులను నిలబెడుతున్నారని అన్నారు. వాహనదారులు ఎక్కువసేపు ఉండలేక వెయిటింగ్ చార్జీలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో 14%-%15 శాతం తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేసేవారని, కానీ ఈ సంవత్సరం సీసీఐ తిరస్కరిస్తోందని చెప్పారు. ఎకరాకు 7 క్వింటాళ్లకే పరిమితం చేయడం అన్యాయమని, మిగిలిన పత్తి రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ, రైతులను మాత్రం నిర్లక్ష్యం చేస్తోందని సత్తిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా పత్తి మొత్తం కొనుగోలు చేయాలని, లేని పక్షంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగా కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, ఉల్లంపల్లి సాయిలు, నీల భిక్షపతి, సార్ల యాదయ్య, దాసరి బాలస్వామి, సున్నం యాదగిరి, దాసరి మహేష్, చింతల ఇంద్రుడు, బొందం నర్సయ్య, బద్దిపడిగా నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏం తప్పు చేశామని కేసులు పెట్టారు!

- పోలీసుల అత్యుత్సాహమా రాజకీయ కుట్రన!
- బిజెపి, ప్రజా సంఘాలు, తాండూర్ డెవలప్మెంట్ ఫోరం విమర్శలు
- 25 మందిపై కేసులు పెట్టడం బాధాకరం
- బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం



**తాండూరు నవంబర్ 6 ప్రజాజ్యోతి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో తాండూర్‌కు చెందిన 13 మంది ప్రాణాలు కోల్పోవడంతో ఆవేదనకు గురైన తాం దూరు ప్రజలు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతూ రోడ్లు బాగు చేయాలంటూ ధర్నా చేస్తే పోలీస్‌లు కేసులు పెడతారా అంటూ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు నాగారం మల్లేశం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోడ్డుపై శాంతియుతంగా ధర్నా చేస్తే తాండూరు పట్టణ పోలీస్‌లు 25 మందితో పాటు మరికొంతమంది పై అక్రమంగా కేసు పెట్టడం సరైన పద్ధతి కాదని గుర్తు చేశారు. ఈ నెల 3న చేవెళ్ల మిర్జాగూడ ఘటనలో తాండూరు కు చెందిన 13 మంది మృతి చెందిన బాధలో మానవత్వం చాటుకునే విధంగా తాండూర్ డెవలప్మెంట్ ఫోరం పిలుపుమేరకు పట్టణ శివారులోని విలయ మూన్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు (కాంగ్రెస్ తప్ప), విద్యావంతులు, మేధావులు యువకులు, మాజీ కౌన్సిలర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుమారు 500 మందికి పైగా ధర్నాలో భాగస్వాము లైనప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని చెప్పారు. అంతే కాకుండా ప్రభుత్వ ఆస్తికి కానీ ఇతర ఎలాంటి నష్టం జరిగించలేదన్నారు. రోడ్లు బాగా లేకపోవడంతోనే 13 నిండు ప్రాణాలు బలి కావడం జరిగిందని ఆ బాధను భరించలేక మానవత్వం చాటుకున్న తప్పేనా అంటూ ఆవేదన వ్యక్తపరిచారు. రోడ్లను బాగు చేయాలంటూ ప్రశ్నించడంతో ఎమర్జెన్సీలో ఉన్న విధంగా పోలీసులు వ్యవహరించడం సరింది కాదని గుర్తు చేశారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

– ఎస్ఎం.గౌసన్, మైనారిటీ నాయకులు



**కొడంగల్ నవంబర్ 6 ప్రజాజ్యోతి :** కొడంగల్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న పనుల్లో చాప్యం జరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నా... క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదని కొడంగల్ పట్టణంలో ప్రధాన రహదారుల ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణాల కోసం తవ్వి వదిలి రోజులు గడుస్తున్నా పనులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దుకాణ సముదాయాల ముందు తవ్వి వదిలేయడంతో వ్యాపారులకు అవస్థలు తప్పడం లేదు. అదే విధంగా అంబెడ్కర్ చౌరస్తా, వినాయక చౌరస్తా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కాకపోవడంతో వాహనదారులు ప్రతినిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేసిన తర్వాత రెండు నెలలు, అనంతరం తవ్వి వదిలేసి మరో రెండు నెలలు నడుస్తున్న పనులు కాకపోవడంతో ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని అన్నారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ మొదట హడావుడి పనులు మొదలుపెడుతూ పొక్లెయిన్ సహాయంతో తవ్వి వదిలేస్తున్నారు. రోడ్డు పక్కన తవ్వి వదిలేయడంతో వాహనాలు వెళ్లాలన్నా, వృద్ధులు చిన్నపిల్లలు నడవాలన్నా, విద్యార్థులు స్కూల్కు వెళ్లాలన్నా ఇబ్బందికరంగా మారిందని ఇప్పటికైనా అభివృద్ధి పనులను వేగవంతం గ పూర్తి చేసేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# గేదెలు ( బర్రెలకు) వినతి పత్రం ఇచ్చిన కెడిపి జేఏసీ



**కోడంగల్ నవంబర్ 06 ప్రజాజ్యోతి :** కొడంగల్‌కు కేటాయించిన పనులను ఇక్కడే నిర్మించాలని గేదెలు(బర్రెలకు) వినతి పత్రం ఇచ్చిన కేడీపీ జేఏసీ కొడంగల్ కు కేటాయించిన మెడికల్, వెటర్నరీ, నర్సింగ్, సమీకృత గురుకుల పాఠశాలలు మరియు ప్రస్తుతం కొడంగల్‌లో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, ఫైర్ స్టేషన్, ఏడి, డిఈ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయాలను పోలేపల్లి, హకింపేపేట్, లగచర్లకు తరలించడాని వ్యతిరేకిస్తూ రాజకీయ నాయకులకు వినతి పత్రాలు ఇవ్వడానికి వెళ్తే అరెస్టుల పర్వం కొనసాగిస్తూ వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో గేదెలకు (బర్రెలకు) వినతిపత్రం ఇచ్చి ఈ ప్రాంతానికి కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలను ఇక్కడే నిర్మించాలని నిరసన తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కేడిపి జేఏసీ కో కన్వీనర్స్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ మండలానికి కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలను అదే మండలంలో నిర్మించి పాలన వికేంద్రీకరణ చేసి అన్ని ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలని ఇంత జరుగుతున్న రాజకీయ పాలక, ప్రతి ప్రతిపక్ష నాయకులకు దున్నపోతు మీద వర్షం కురిసినట్టు ఉన్నది వీళ్ళ తీరు కొడంగల్ కు ఇంత అన్యాయం జరుగుతున్న నోరు మెదపని పరిస్థితి,బ్రతుకుతెరువు లేనటువంటి ఈ ప్రాంతంలో ఓట్ల కోసమై ప్రజల దగ్గర ఏ ముఖం పెట్టుకుని రేపు రేపు ప్రజల్లో తిరుగుతారో అనేది ప్రశ్నార్థకంగా మారిన రాజకీయ నాయకుల పరిస్థితి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేడిపి జేఏసీ కో కన్వీనర్స్ యు.రమేష్ బాబు, సూర్య నాయక్, మాసాని వెంకటయ్య, జి రమేష్ బాబు, పకీరప్ప, చిన్నయ్య, కుదురుమల్ల సాయిలు, ఖాజా, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# హైవే రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న బాధితులతో కలెక్టర్ సమావేశం




**కొడంగల్ నవంబర్ 06 ప్రజాజ్యోతి :** కోడంగల్‌లోని నేషనల్ హైవే 163 మహబూబ్ నగర్ నుండి చించోళి వరకు రోడ్డు వైనింగ్ పనులకు సంబంధించి స్ట్రక్చర్స్(కట్టడాలు) కోల్పోతున్న వారితో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. గురువారము కల్లెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు కోడంగల్ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ (ఆర్ఓడబ్ల్యు)లో గల 107 మందికి కట్టడాలలో 55,114 చదరపు అడుగుల కట్టడాలకు నోటిఫికేషన్ జారి చేయడం జరిగిందని, ఇందులో బాగంగా కట్టడాల విలువ, బోర్ వేల్స్ విలువ, చెట్ల విలువలను చూసి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు బాదితులు సమ్మతించినందున వారికీ పది రోజుల్లో నష్ట పరిహారం అందించబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసిల్దార్ రామ్ బాబు, సుపరింటేన్డెంట్ నఫీష్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదం బాధాకరం

– మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం – ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు నవంబర్ 6 ప్రజాజ్యోతి :** మీర్జాగూడ బస్సు ప్రమాదం బాధకరమైన టువంటి ఘటన అని ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేం దర్ రెడ్డి గుర్తు చేశారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని పలు కుటుంబాలను పరామర్శించేందుకు వచ్చిన ఆయన పలువురు బాధిత కుటుంబాలను ఓదార్చారు. అలాగే బస్సు ప్రమాదంలో మృతి చెందిన ఇందిరమ్మ కాలనీకి చెందిన సాహేన బేగం, ఖాలీద్, ఓ పసి పాప కుటుం బాన్ని పరామర్శించి రూ. 60 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా బృందావన్ కాలనీకి చెందిన తబస్సుమ్ కుటుంబాన్ని పరామర్శించి రూ 20వేల రూపా యల ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆకుటుంబానికి భరోసా కల్పించారు. అదేవిదంగా మాజీద్, కుమారుడు మాసిన్ లకు ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మాణానికి సాయం చేస్తానని హామీ ఇచ్చారు. శివాజీ చౌక్ వాల్మీకి నగర్ లోని మృతురాలు వెంకటమ్మ కుటుం బాన్ని పరామర్శించి రూ 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి లక్ష్మి చేతికి అందిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకు పెరిగి పోతున్న రద్దీ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. అందులో తాండూరు ప్రాంతానికి చెందిన 13 మంది మృతి చెందడంతో తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకు... కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన



**పరిగి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని పరిగి కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ సభ్యులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ సభ్యులు శివ, కలిమ్ మాట్లాడుతూ తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల చదువులకు ఆటంకము కలుగకుండ స్కాలర్షిష్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్ నాయకులు, భాను ప్రకాష్, మధు, శిషంత్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, నిర్భయ, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

- మహిళల భద్రతకు షీ టీం భరోసా
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు



**పరిగి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :** సెల్ ఫోన్ వాడకం ఆసరాగా చేసికొని జరిగే ఆన్లైన్ మోసంతో అప్రమత్తంగా వుండాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు అన్నారు. అదేవిధంగా మహిళల భద్రత కోసమే షీ టీం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుల్తాన్ పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి వివరించారు. మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్‌లో మోసపోయినట్లు గుర్తించిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు షీ టీం సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.




# జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం




**అబ్దుల్లా పూర్ మెట్టు నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :** జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచిన స్కూల్ విద్యార్థులు విగ్నేష్,కార్తీక్,సాయి తేజస్వి,హిమబిందు,రమాదేవి లకు కుంట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటుగా ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా ప్రశంస పత్రాలతో పాటుగా ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగింది.

# శాంతియుత జగద్గిరిగుట్ట కోసం ప్రతి ఒక్కరం పాటుపడదాం

అఖిలపక్ష నాయకుల పిలుపు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 6(ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్టలో బుధవారం నాడు జరిగిన హత్య ఘటన చాలా దారుణమని సభ్య సమాజం భయభ్రాంతులకు గురైందని ఇలాంటి సంఘటనలు మరోసారి పునరువృతం కాకుండా చూడడానికి జగద్గిరిగుట్టలోని ప్రతి ఒక్కరూ పాటుపడాలని దానికి పోలీస్ అధికారులు కూడా సహకరించాలని కోరుతూ నేడు అఖిలపక్ష నాయకులు అంబేద్కర్ విగ్రహం దగ్గర సంఘటనను ఖండించి జగద్గిరిగుట్ట సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు మెమోరండం ఇవ్వడం జరిగింది. జగద్గిరిగుట్ట అంటే మినీ తెలంగాణగా పేరుపొంది రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వలస వచ్చే కార్మికులకు నిలయంగా ఏర్పడి అందరూ కలిసిమెలిసి జీవించే ప్రాంతమని అందరూ భావించే వారని,కానీ నేడు గంజాయి కారణంగా జగద్గిరిగుట్టలో దాడులు హత్యలు గత మూడు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఏదో ఒక దగ్గర ఇటువంటి హత్యలు జరుగుతున్నాయని దీనివల్ల జగద్గిరిగుట్టకు చెడ్డ పేరు రావడమే కాకుండా ఇక్కడికి కొత్తవాళ్లు రావడానికి ఇబ్బంది పడితే రాబోయే రోజుల్లో జగద్గిరిగుట్ట ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని కావున ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా జగద్గిరిగుట్ట వాసులందరూ రాజకీయాలకతీతంగా కలిసివచ్చి అన్ని బస్తీలలో బస్తీ పెద్దలు మరియు యువకులు కలిసి గంజాయి నిరోధక కమిటీలు ఏర్పాటు చేసి గంజాయి బస్తీలలోకి రాకుండా చేయగలిగితే ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగవని మంచి శాంతియుత వాతావరణం ఏర్పడి ప్రజలు సంతోషంగా కలిసిమెలిసి జీవించే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరం మన బాధ్యతగా ఈ పోరాటంలో కలిసి రావాల్సిందిగా కోరారు. అనంతరం జగదీర్ గుట్ట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు వినతి పత్రం సమర్పించి బస్తీలలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో గస్తీని మరింత తీవ్రతరం చేయాలని గంజాయి లభించిన వారిని మరియు అమ్మిన వారిని ఈ ప్రాంతంలో ఉండకుండా బహిష్కరించాలని కోరారు. దానికి బస్తివాసులందరూ మీ తోడుంటారని జగద్గిరిగుట్టను గంజాయి లేని ప్రాంతంగా నిర్మించడంలో పోలీసులే బాధ్యత వహించి పౌర సమాజాన్ని కదిలించాలని కోరారు. జగద్గిరిగుట్టలో గంజాయిని లేకుండా చేయడానికి ఈ నెల 11 నాడు అన్ని బస్తీ కమిటీలతోటి సమావేశం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్, టిఆర్ఎస్, ఏఐటియుసి, జనసేన, ఎం ఆర్ పి ఎస్, జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, కాంగ్రెస్ నాయకులు సాయి పంతుల, టిఆర్ఎస్ నాయకులు సాజిద్, జనసేన నాయకులు సతీష్, మహాజన జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు దప్పు రామస్వామి, తొండ వెంకట్, సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు సదానంద్, కే వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, మైనారిటీ నాయకులు ఇమామ్, జంబు,భాస్కర్,మల్లేష్, నరసింహ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో ఆఫ్రికా నత్తల కలకలం

– బోయిన్ పల్లి మిలిటరీ స్థలంలో పెద్ద ఎత్తున నత్తల ఉధృతి
– రసాయనాలు, ఉప్పు ద్రావణాలతో పిచికారి చేసిన కంటోన్మెంట్ యంత్రాంగం



**బోయిన్ పల్లి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి) :** భాగ్యనగరంలో ఆఫ్రికా నత్తల ఉధృతి ఆందోళన కలిగిస్తోంది. బోయిన్‌పల్లి ప్రాంతంలోని మిలిటరీ స్థలంలో భారీ సంఖ్యలో ఆఫ్రికా నత్తలు విస్తరించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న కంటో న్మెంట్ యంత్రాంగం వెంటనే చర్యల్లోకి దిగి, రసాయనాలు, ఉప్పు ద్రావణాలతో పిచికారి నిర్వహించింది. అధికారులు ఈ నత్తలు పంటలకు, మొక్కలకు హానికరమని, పర్యావరణానికి కూడా ముప్పు కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి నత్తలు కనిపించినప్పుడు వాటిని చేతితో తాకకుండా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.



# బోయినపల్లిలో కనిపిస్తున్న నత్తలు



**బోయిన్ పల్లి, నవంబర్ 6.(ప్రజాజ్యోతి):** నగరాల్లో, ముఖ్యంగా కంటోన్మెంట్ ప్రాంతంలోని బోయినపల్లిలో ఆఫ్రికన్ నత్తలు వాటి నత్తల బెడద పెరుగుతోంది. ఇవి మొక్కలను నాశనం చేస్తున్నాయి, ఈ ప్రాంతానికి ఎలా వచ్చియో గాని ఈ ప్రాంతంలో గుంపులు గుంపులుగా చెట్లపైన పెద్ద పెద్ద వృక్షాల పైన చేరి పచ్చని చెట్లను మేస్తున్నాయి దీంతో పచ్చని చెట్లు మాడి పోతున్నాయి చెట్లు నెలకొరుగుతున్నాయి, ఇది ఇలా ఉంటే చుట్టుప్రక్కల వున్నా నివాసాలలో మొక్కలకు నీటి సంపులలోకి చేరుతున్నాయి ముక్యంగా పండ్ల చెట్ల పైన ఈ చేరుతున్నాయి. దీంతో పట్టణవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నత్తలు తేమగా ఉండే, నీడగల ప్రదేశాల్లో వృద్ధి చెందుతాయి, ఇవి తోటలు, పార్కులు , ఇళ్లలో కూడా కనిపిస్తాయి. ఈ క్రమం లో కంటోన్మెంట్ ప్రాంతం లోని బోయినపల్లి మల్లారెడ్డి గార్డెన్స్ ప్రక్కన వున్నా మిలిటరీ కి చెందిన మూడు ఎకరాలకు పైన విస్తీర్ణం లో నిరుపయోగంగా చెత్త చెదారం తోపాటు వర్షం నీరు నిలిచే స్థలంలో వున్నా పచ్చని చెట్లకు ప్రహరీ గోడలకు ఎక్కడ చూసిన నత్తలు గుంపులుగుంపులుగా కనిపిస్తున్నాయి, వీటిని నివారించడం లో కంటోన్మెంట్ బోర్డు అధికారులు తలలు పట్టుకుంటున్నారు . ఈ ప్రాంతం లోని ప్రధాన రహదారిలో ని ప్రహరీ గోడలపైన వున్నా నత్తలను చూస్తున్న స్థానికులు భయందోళనకు గురవుతున్నారు. ఇవి ఆఫ్రికా నుండి భారతదేశానికి కొన్ని ఏళ్ల క్రితమే వచ్చాయి. ఇవి జూలై నుండి ఫిబ్రవరి మధ్యకాలంలో ఎక్కువగా సంతానోత్పత్తి చేస్తాయి. ఒక నత్త నెలకు వందల సంఖ్యలో గుడ్లు పెడుతుంది. వీటి జీవితకాలం ఐదు నుంచి ఆరేళ్లు ఉంటుంది. ఆకులు, చిగుళ్ల కాండలు పూత పిందెలనే కాకుండా పెద్ద వృక్షాలనే నెలకొరిగించేలా దాడులు చేస్తాయి, ఈ నత్తలు నగరంలోని పలు ప్రాంతాలతోపాటు ఆంధ్రప్రదేశ్ కు చెంది పలు జిల్లా లోని బోప్పాయి, ఆయిల్ ఫామ్, మిరప, జమ, అరటి, తోటలలో దాడులు చేసాయి దీంతో ఆప్రాంత రైతు బాధలు అన్ని ఇన్నీకావు ..హైదరాబాద్ వంటి నగరాల్లో నత్తల సంఖ్య పెరుగుతోంది, దీనివల్ల ఇళ్లలో మరియు పార్కులలో మొక్కలకు నష్టం వాటిల్లుతుంది. వీటిని నిర్మూలించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తోటలలోని భూమి రంధ్రాలు, పూల కుండల కింద, రాళ్ల మధ్య, కంపోస్ట్ కుప్పలు, ఆకుల కుప్పలు ఎక్కువగా బొప్పాయి చెట్లు కలప కుప్పలలో ఇవి నివసిస్తాయి. ఈ నత్తలు, ఒక్కో మొక్క నుంచి మరొక మొక్కకు సులభంగా వ్యాప్తి చెందుతూ ఇప్పుడు బోయినపల్లి, ఓల్డ్ బోయిన్ పల్లి లోని పలు ప్రాంతాలలో సమస్యగా మారాయి. ఒక్క నత్త వందల సంఖ్యలో గుడ్లు పెట్టే స్వభావం కలిగి ఉండటంతో అవి వేగంగా పెరుగుతున్నాయి. బోయినపల్లి లోని మిలిటరీ స్థలం లో అభివృద్ది చెందుతున్న నత్తల నివారణకు చెర్యలు తీసుకుంటున్నాము, ఈ ప్రాంతం లో వాటినివారణకు కావాల్సిన మందులు పిచికారీ చేస్తున్నాము, వాటికీ వేడి తగిలే విధానంగా చెర్యలు తీసుకుంటున్నాము ఎప్పటికపుడు వాటిని తగల బెడుతున్నాము, యంత్రాంగాన్ని అప్రమతం చేస్తూము అని కంటోన్మెంట్ బోర్డు హెల్త్ సూపర్డెంట్ దేవేందర్ అన్నారు.

# సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన

-ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలుసుకుని సూచనలు చేసిన పోలీస్ అధికారులు.

జగిత్యాల క్రైమ్, నవంబర్ 06,ప్రజాజ్యోతి
ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం కల్పించాలన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే దిశగా విస్తృత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.ఇందులో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో







పోలీసులు ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలుసుకుని, సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఉదయం వాకింగ్‌కు వచ్చే ప్రజలను పోలీసులు ప్రత్యక్షంగా కలుసుకుని, సైబర్ మోసాల నుండి రక్షించుకునే విధానాలపై వివరించారు.ప్రజలు ఆన్‌లైన్‌లో ఆర్థిక లావాదేవీలు చేయడం, షాపింగ్, ట్రేడింగ్, సోషల్ మీడియా ఉపయోగించడం వంటి సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ మోసగాళ్లు పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఫోన్ కాల్స్, ఫేక్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా లింక్స్, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా వ్యక్తిగత వివరాలు దొంగిలించి ఖాతాల్లో నుంచి డబ్బు తీసుకుంటున్నారని తెలిపారు.
సైబర్ మోసల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయరాదు,
బ్యాంకు వివరాలు, ఓటీపీ, ఆధార్, పాన్ నంబర్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వరాదు,
ఏదైనా అనుమానం కలిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలి, లేదా
www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# సేవా నిబద్ధత క్రమశిక్షణ తో పనిచేయాలి

-జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్
-పదోన్నతి బదిలీపై జగిత్యాల జిల్లాకు వచ్చిన హెడ్ కానిస్టేబుళ్లుకు సూచనలు చేసిన ఎస్పీ

జగిత్యాల క్రైమ్, నవంబర్06, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలో పదోన్నతి బదిలిలో బాగంగా నిజామాబాద్ ,అదిలా బాద్ జిల్లాల నుండి జగిత్యాల జిల్లా కు బదిలీ అయిన 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు 2025 నవంబర్ 06 గురువారం రోజున జిల్లా పోలీస్



ప్రదాన కార్యాలయం లో జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని కలిశారు ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి పదోన్నతి పొందిన వారికి శుభాకాంక్షలుతెలియజేస్తూ,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన

జగిత్యాల టౌన్, నవంబర్ 06,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీలో సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం డిఎస్పి రఘు చందర్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ పోలీస్ అధికారులు సీఐ కరుణాకర్ ఎస్ఐ రవికిరణ్, కుమార స్వామి విచ్చేసి, విద్యార్థులకు ప్రస్తుత డిజిటల్ యుగంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి సమగ్రంగా వివరించారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, బ్యాంకింగ్ యాప్‌లు, మోసపూరిత లింక్‌ల ద్వారా జరుగుతున్న మోసాలను గుర్తించే పద్ధతులు, వాటి నివారణ చర్యలు, బాధితులు తీసుకోవాల్సిన తక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు.అలాగే విద్యార్థులు ఇంటర్నెట్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారం ఎవరికీ ప ంచుకోవ ద్ద ని, అ నుమానాస్ప ద లింక్‌లు క్లిక్ చేయ రాద ని సూచించారు. చిన్న వ య సులోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని స ద్వినియోగ ం చేసుకోవాల ని, దాని వల్ల సమాజానికి మేలు కలగాలని ప్రేర ణాత్మ క ంగా చెప్పారు.






విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా వినిపించి, తమ సందేహాలను పోలీస్ అధికారులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థుల్లో సైబర్ అవగాహన పెరగడం చాలా అవసరం. ఇలాంటి కార్యక్రమాలు వారికి భద్రతా అవగాహనను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రం బస్టాండ్ పరిధిలో ప్రయాణికులలో రోడ్డు ప్రమాదాల ప్రభావంపై అవగాహన కార్యక్రమం

జగిత్యాల టౌన్, నవంబర్ 06,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా బస్ స్టాండ్ ఆవరణలో ఆర్టీసి భద్రతా బాధ్యతలను రూఢిగా నిలబెడుతూ సామాన్యులలో రైత్య భావన పెంపొందించడానికి డిపో చర్యలు గూర్చి జగిత్యాల డిపో మేనేజర్ కల్పన ప్రత్యేకంగా చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా సాధారణ ప్రజలలో రహదారి సురక్ష్యతపట్ల చైతన్యాన్నికలిగించి, ఆర్టీసి సిబ్బంది, ప్రయాణికుల మధ్య బాధ్యతా భావనను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు.జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ పరిసరాల్లో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం స్థానిక ప్రజలకి,ఆర్టీసి సిబ్బందికి రోడ్డు ప్రమాదాల ప్రమాదం తగ్గించే మార్గాలపై ప్రామాణిక, ప్రాక్టికల్ సూచనలు అందించడం గాను, భద్రతా సంస్కృతి పునర్నిర్మించడా నికి గాను నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై రవి కిరణ్, డిపో మేనేజర్ కల్పన, ఎం.ఎఫ్. కవిత, స్టేషన్ మేనేజర్ రవీందర్ రావు, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ డిపోలో నుండి అనేక ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు. ఇది ఒక సాధారణ అవగాహన సభగా కాకుండా, ప్రయాణ విధానాల్లో తక్షణమే అమలు చేయదగిన జాగ్రత్తలకు ప్రావ్యవస్థగా రూపాంతరానికి ఉపకరించే కార్యక్రమంగా నిర్వహించబడింది అని తెలిపారు.తదుపరి డిపో మేనేజర్ కల్పన మాట్లాడుతూ, బస్ ఎక్కించే నుండి బస్సు నుంచి దిగించే ప్రతీ క్షణం ఒక జాగ్రత్త ప్రధాన కర్తవ్యమని, ప్రయాణికులు ఆర్టీసి సిబ్బంది ఇద్దరూ కలసి ప్రతి సమయాన్ని సురక్షితం చేయాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా చెప్పిన అంశాలలో బస్సు నిలిచిన తర్వాత మాత్రమే ఎక్కడం, దిగడం వంటి మూలికీయ నియమాలను పట్టించుకోవడం ముఖ్యమని, ప్రయాణికులు బస్సులోకి ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు సెల్ ఫోన్‌లో మాట్లాడటం లేదా ఫోను చర్చలో మునిగివుండటం వల్ల అవినీతి పరిస్థితులు, అసమయపు పాదజారులు, సమన్వయ లోటు వంటి ప్రమాదకర పరిణామాలు చూస్తున్నట్లు వివరించారు.అలాగే మనం బస్ ఎక్కే తొందరలో ఉంటే దానినే అలుసుగా చూసుకొని దొంగలు మన విలువైన వస్తువులు అపహరిస్తుంటారు జాగ్రత్తగా అన్ని గమనిస్తూ వెల్లుతుండాలి అని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేసిన తగు జాగ్రత్తలలో బెంచింగ్, బస్సు ఆగిన నిర్దిష్ట స్థాయిలో మాత్రమే బరువు పెట్టి అడుగులు వేయటం, పిల్లలు, వృద్ధులు మ ముందు శ్రద్ధగా చూసుకోవటం, బావ్‌బిగ్గ (బ్యాగులు) నిలిపి పెడుతుండకూడదు, ప్రయాణికులు బస్సు



బరువుతో గట్టి పట్టుకుని ఉండాలని,బస్సు మెల్లగా వదిలే సమయాల్లో మాత్రమే తారస తీసుకోవాలని వంటి వివరాలు ఉన్నాయి. అదే సమయంలో డ్రైవర్లు కండక్టర్లు తమ దృఢ నైతిక బాధ్యతలను గుర్తుకుని వేగ పరిమితులను గౌరవించడం, ఆకస్మిక బ్రేకింగ్ సమయంలో ప్రయాణికులను ముందుగానే హెచ్చరించడం,బస్సు నిర్వహణలో అవసరమైన ఫిట్‌నెస్, బీమ్‌లైట్లు, టైర్ల శ్రద్ధ, టైర్న్ సిగ్నల్స్ వంటి మెకానికల్ అంశాలకు బదులుదెలుపు ఇవ్వడం ద్వారా ప్రమాదాల్ని తగ్గించగలరని స్పష్టం చేయబడింది అని తెలిపారు తదుపరి పట్టణ ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల జరగే ప్రమాదాల తీవ్రతను పరిశీలించి, నిర్లక్ష్యంతో జరిగే డ్రైవింగ్, పాదచారుల అనాగరికమైన రవాణా ప్రవర్తనలను తగ్గించేలా స్థానిక పోలీస్ స్టేషన్లు, ఆర్టీసి డిపోలతో కలిసి ఆకర్షక చర్యలు చేపడతామని తెలిపారు. స్థానిక పరివారాల వారిగా ప్రతి ఒక్కరూ చిన్న జాగ్రత్తలు పట్టుతే గ్రామీణంగా పట్టణంగా రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలమని ఆయన విపులంగా వివరించారు.స్టేషన్ మేనేజర్ రవీందర్ రావు హెడ్ కానిస్టేబుల్ శేఖర్ ముఖ్యంగా ఆర్టీసి బస్సుల నిర్వహణలో నిబంధనల అమలు, డ్రైవర్‌లకు నిరంతర శిక్షణ, ఎమర్జెన్సీ పరిపాలనా ప్రోటోకాల్స్ అమలు, అలాగే స్థానిక ప్రజలతో సఖ్యత



కల్పించుకుని భద్రతా ఆధ్వర్యాన్ని పెంచే అంశాలపై దృష్టి పెట్టాలి అని వివరించారు. ముఖ్యంగా బస్సు పునరుద్ధరణ సమయాల్లో వాహనం పరీక్షలు, బ్రేక్ పరీక్షలు, టైర్ల ద్రవ్యం సిగ్నల్ వ్యవస్థలకు సంబంధించి కఠోర ప్రమాణాలు పాటించడంతో ఓ పెద్ద భద్రతా మెరుగుదల సాధ్యమవుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు అందించిన ప్రధాన సందేశం ఏమిటంటే సురక్షిత ప్రయాణం ఒకవైపు ఆర్టీసి బాధ్యతగానే ఉంది కానీ అదే విధంగా ప్రతి ప్రయాణికుడి చైతన్యమే ఆ బాధ్యతను సంపూర్ణంగా చేయగలదని. ఒకరి చిన్న అప్రమత్తత వల్లే అనేక జీవితాలను రక్షించవచ్చని, అందరూ కలసి సాధారణ నైపుణ్యాలు పాటిస్తే బహుళ ప్రమాదాల్ని నివారించగలమని అవగాహన పెంచడం ఈ కార్యక్రమము యొక్క కీలక ఫలితం. డిపో మేనేజర్ కల్పన యొక్క ఉద్దేశ్యాన్ని ఒక నిర్దిష్ట వ్యాఖ్యగా తీసుకుంటే, లక్ష్యంగా పెట్టుకున్నది జగిత్యాల ప్రజల్లో రహదారి భద్రత పట్ల సజీవమైన చైతన్యాన్ని నింపించటం, ఆర్టీసి సేవలు ప్రజాస్వామ్యంగా మరింత నమ్మదగినవిగా మారేలా చేయటం, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది తమ వృత్తి భద్రతా ప్రమాణాలను పెంపొందిస్తూ ప్రయాణికులతో సంయమనం కలిగి పనిచేయాలని నిరూపించటం. ఈ లక్ష్య సాధనలో స్థానిక కమ్యూనిటీల, పౌర సంస్థల, పోలీస్ శాఖల తో సమన్వయం ఏర్పరచి నిరంతర అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, బస్సు నిర్వహణ సంబంధి నిరంతర తనిఖీలను అమలులో పెట్టాలని ఆమె భావిస్తున్నారు.ప్రస్తుతం జరుగుతున్న అనేక రోడ్డు ఘటనల నేపథ్యం చూస్తే, డిపో స్థాయిలో చేపడుతున్న ఈ తరహా అవగాహన కార్యక్రమాలు స్థానికంగా ఎంతో ప్రభావవంతంగా మారతాయని విశ్లేషకులు, ట్రాఫిక్ నిపుణులు అభిప్రాయపడి ఉన్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని తరచుగా పునరావృతం చేయడం అవసరం. ప్రజలలో బాధ్యతా భావన పెంపొందిస్తే మాత్రమే బస్ ప్రయాణం పూర్తి సురక్షితంగా మారుతుంది. ఆర్టీసి ప్రకటనలు, స్థానిక పత్రికలు, సామాజిక మాధ్యమాలు ద్వారా నిరంతర సమాచారం అందిస్తే వివేకపూర్వక ప్రయాణ సంస్కృతి మేమరింత వేగంగా స్థాపితమవుతుంది.
కార్యక్రమం ముగిసేటప్పుడు పాల్గొనిన అధికారులు ఔత్సాహికంగా ప్రజలను కోరారు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు పాటించి, చిన్న చిన్న నియమాల్ని ఆచరించడం ద్వారా చాలా పెద్ద ప్రమాదాలను నివారించగలరని. డిపో మేనేజర్ కల్పన మాట్లాడుతూ,ప్రజల భద్రతా కల్పన ఆర్టీసి సేవల విజయానికి నిత్యంగా కీలకమన్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రైవేట్ కాలేజీల నిరవధిక బంద్

--పెండింగ్ ఫీజు బకాయిల విడుదల చేయాలని కళ్లకు గంతలు కట్టుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు.

జగిత్యాల టౌన్,నవంబర్ 06,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలోని పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సిబ్బంది గత 4 రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలు కొనసాగిస్తున్న నిరవధిక బంద్ కు మద్దతుగా కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలియజేసి కలెక్టరేట్ లో అధికారులకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉన్నత విద్యకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం ద్వారా ఉన్నత విద్య కుంటు పడే అవకాశం ఉందని,కళాశాల నిర్వహణ యజమానులకు భారంగా మారి, సిబ్బందికి వేతనాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరినారు. సిబ్బంది అంతా కళ్ళకు గంతలు కట్టుకొని కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలియజేసి కార్యాలయ ఏవో కి వినతి పత్రం




అందించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, ఎస్ ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోప మునీందర్ రెడ్డి, మల్లికార్జున్, నలంద డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి సురేష్ సుమారు 200 మంది అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# గింజ కటింగ్ లేకుండా ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

దళారులను నమ్మి మోసపోవద్దు
అన్నదాత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

సుల్తానాబాద్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి మంచిరామి కనుకుల రాముని పల్లి రేగడి మద్దికుంట అల్లీపూర్ సుద్దాల గ్రామాలలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు ఈ సందర్భంగా మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా సింగిల్ విండో అలాగే ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



పెద్దపెల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ లు కోట వీణ రాజమల్లారెడ్డి గడ్డం మహిపాల్ రెడ్డి సీఈవో లు సతీష్ , బొంగోని దేవేందర్ ఉపాధ్యక్షుడు కొమ్మిడి వెంకట్రాంరెడ్డి , కళ్లేపెల్లి జానీ కాసర్ల అనంతరెడ్డి చక్రధర్ రావు డైరెక్టర్లు గాండ్ల శంకరయ్య, మాచర్ల అశోక్ ,తిప్పిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,కోల జగన్ ,మైలారం నారాయణ, పోలం శ్రీనివాస్ ,గూడ రమేష్ ,కర్రె రమేష్ ,అంగడి శ్రీనివాస్, మినుపాల ఢిల్లేశ్వర్ రావు , వెంగళ్ రావు , ఒజ్జ సమత , పుట్ట సదయ్య , మొండయ్య , నాగయ్య, గట్టు శ్రీనివాస్ ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్ పూరెల్ల లలిత ,ఏదుల్లా కనకమ్మ, ఉప్పు సంపత్ పల్లెర్ల లింగయ్య గార్లు , మాజీ ఎంపీటీసీ మీస లక్ష్మి సత్యనారాయణ సాయికిరణ్ కనుకుల గ్రామ మాజీ సర్పంచ్ పోలు అంజయ్య తూడి సతీష్ రాకేష్ గడం అనిల్ తోపాటు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

జిల్లాలో 70 శాతం మార్క్ ఔట్ పూర్తి
ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్ళపల్లి నవంబర్ 6: (ప్రజా జ్యోతి)
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు



వేగంగా ముందుకు సాగుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్, మండేపల్లి, చింతలపల్లి, రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కే కే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు.ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. అందుబాటులోకి తీసుకురావాలి తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే రాళ్ళపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, విద్యార్థులకు అందిస్తున్న బోధన, మౌలిక సదుపాయాల తీరుపై ఆమె ఆరా తీశారు.
ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, హౌసింగ్ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, డీపీఓ శర్ఫుద్దిన్, తహసిల్దార్ జయంత్ కుమార్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,ఆర్ ఐ దినేష్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి,మునిగేలా రాజు, జూపల్లి రాజేశ్వర్ రావు, పొన్నం లక్ష్మణ్ గౌడ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి,కటకం రాజు,కొత్త రవి,ఆరేపల్లి బాలు,పెద్దూరు తిరుపతి,చెన్నమనేని ప్రశాంత్,గుగ్గిళ్ళ శ్రీకాంత్,గుగ్గిళ్ళ భరత్, జెలెంధర, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- వరిపంట నష్టానికి ఎకరానికి రూ.25 వేలు పరిహారం ఇవ్వాలి.
- ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని రైతాంగాన్ని రక్షించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం అందజేత

కరీంనగర్ టౌన్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి)
మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలసి గురువారం కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం అందజేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం కురిసిన వర్షం కారణంగా చొప్పదండి నియోజకవర్గంలో వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ప్రజలతో రైతులతో మమేకమై స్థానిక సమస్యల పట్ల పూర్తిగా అవగాహనతో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారన్నారు.



ఇప్పుడు ఎన్నికైన చొప్పదండి శాసనస భ్యుడు ఎక్కడుంటాడో ఎవరికి తెలియదు అన్నారు. ప్రజలు మిమ్మల్ని గెలిపించింది, ఇందుకేనా అని ప్రశ్నించారు.గత రెండు సంవత్సరాల నుండి రైతుల పట్ల ఇదే తంతు కొనసాగడం బాధాకరమని అన్నారు.చొప్పదండి నియోజకవర్గంలో 300 పైచిలుకు కొనుగోలు సెంటర్లు ఉంటే, ఇప్పటివరకు పది నుండి పదిహేను శాతం వరకే సెంటర్లు ప్రారంభోత్సవం జరిగినాయి అని, అన్నారు.దయచేసి ఇప్పటికైనా జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.
వడ్లకు నల్లగింజ, తేమ ఉన్నా, రైస్ మిల్లర్లు వెనక్కి పంపకుండా కొనుగోలు చేయాలని, పత్తి రంగు మారినా, మ్యాచర్ తో సంబంధం లేకుండా సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తలారి రాణి నరసింహులు

ముస్తాబాద్: నవంబర్ 6 ( ప్రజా జ్యోతి)
ముస్తాబాద్ మండలం నామాపూర్ చికోడ్ మద్దికుంట మోహిని కుంట వెంకటరావుపల్లి గ్రామాల లో కొనుగోలు కేంద్రాలను గురువారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు సందర్శించారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాలని కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు లారీల



సమస్య ఉందని తెలియజేయగా సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి వెనువెంటనే లారీలను పంపించాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కదిరే సత్య గౌడ్, మామిళ్ళ శ్రీకాంత్, కొనుగోలు సెంటర్ నిర్వాహకులు, హమాలీలు రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# వెట్ ల్యాండ్ పరిరక్షణతో పర్యావరణానికి మేలు

## అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి

## వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక వెట్ ల్యాండ్ పరిరక్షణతో పర్యావరణానికి మేలు జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్,జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు.వెట్ ల్యాండ్ కమిటీ బాధ్యతలు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కమిటీ సభ్యులకు జిల్లా అటవీ శాఖ అధికారి వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ★ చిత్తడి భూముల వెట్ ల్యాండ్ సంరక్షణ కోసం 2017 సంవత్సరంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టిందని అన్నారు. వెట్ ల్యాండ్ గుర్తింపు, సంరక్షణ కోసం జిల్లా వెట్ ల్యాండ్ కమిటీని కలెక్టర్ చైర్మన్ గా ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రాథమికంగా నోటిఫై చేసేందుకు రాష్ట్రంలో 11 వేల 468 వెట్ ల్యాండ్ లను గుర్తించడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 467 వెట్ ల్యాండ్ లు 8 వేల 911 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్నట్లు తేలిందని అదనపు కలెక్టర్ తెలిపారు. చెరువులు, రిజర్వాయర్, కాల్వల ఫీడర్ చానెల్స్, మత్స్య శాఖ పరిధిలో ఉన్న ప్రణాళిక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిధిలో ఉన్న సమాచారం పరిగణలోకి తీసుకుంటూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలలు ధృవీకరించాలని అన్నారు.చిత్తడి నేలలు గుర్తించడం ద్వారా భూమి యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో మారదని, రైతులు, భూ యాజమాన్యులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. చిత్తడి నేలల్లో కొన్ని పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందని అన్నారు.చెన్నై మహానగరంలో ఇటీవల వచ్చిన భారీ వరదలకు చిత్తడి నేలలు సంరక్షించకపోవడం ప్రధాన కారణమని తేలిందని అన్నారు.చిత్తడి నేలల భూ స్వభావం మార్పు చేయరాదని, పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దని, నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించవద్దని, శుద్ధి చేయని వ్యర్థాలను విడిచి పెట్టడానికి వీలు లేదని అన్నారు.రాష్ట్రం నుంచి మనకు వచ్చిన సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో చిత్తడి నేలల్లో పర్యటించి స్థానిక పరిస్థితులపై నివేదిక సిద్ధం చేసి జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలను 6 నెలల లోపు నోటిఫై చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.చిత్తడి నేలల్లో అనేక రకాల మొక్కలు, పక్షులు, జంతువులు ఆవాసాలను ఏర్పర్చుకుంటాయని అన్నారు. తడి భూములలోకి కాల్వ సహజ ప్రవాహంలో మానవ జోక్యాన్ని గుర్తించాలని, తడి భూములను రక్షించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.చింతకాని మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసి ముందస్తుగా చిత్తడి నేలలు గుర్తించి అక్కడ పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. నీటి వనరుల్లో ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ సమీపంలో తడి భూములను గుర్తించాలని అన్నారు. రాబోయే మంగళవారం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ డి. పుల్లయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా ఇరిగేషన్ అధికారి టి.వెంకట్రాం,డిప్యూటీ సిఇఓ కె.నాగపద్మజ,జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి.మధుసూదన్, ఇరిగేషన్ ఇఇ అనన్య, మధిర, వైరా మునిసిపల్ కమిషనర్లు ఏ. సంపత్ కుమార్,యు. గురులింగం, ఖమ్మం నగరపాలక సంస్థ హార్టికల్చర్ అధికారిణి బి రాధిక,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఖమ్మం టూ టౌన్ ఎస్ఐ రమేష్ అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సైబర్ నేరాలపై ప్రజలకు, క్రీడాకారులకు,యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్,ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు.




# యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన టౌన్ ఏసీపీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి హాజరైన ఏసీపీ మాట్లాడుతూ విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు.ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని,ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు.విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున విద్యా సంస్థల యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసినప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు.చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటీ విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యనుఅభ్యసించాలని,అత్యుత్సాహానికిపోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.




# ముస్లింలు 'ఆశ' స్కాలర్ షిప్ లను సద్వినియోగం చేసుకోవాలి

## మైనారిటీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 6, ప్రజా జ్యోతి


స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ అందిస్తున్న "ఆశ" స్కాలర్ షిప్ లను అర్హులైన ముస్లిం విద్యార్దులు దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా తెలిపారు, గురువారం పాల్వంచలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్దులకు రూ.15 వేలు, డిగ్రీ విద్యార్దులకు 75 వేలు, పీజీ విద్యార్దులకు 2,50,000, ఐఐటి విద్యార్దులకు 2లక్షలు, ఐఐఎం విద్యార్దులకు 5 లక్షలు, వైద్య విద్యార్దులకు 4,50,000 చొప్పున, విదేశాలలో చదువుతున్న వారికి 20 లక్షలు సంవత్సరానికి అందజేయటం జరుగుతుందన్నారు. విద్యార్దులు గత సంవత్సరంలో సాధించిన పరీక్షా ఫలితాల్లో 75 శాతం మార్కులు పొంది, కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల నుండి 6 లక్షల లోపు కలిగిన భారతీయ విద్యార్దులందరికి ఈ స్కాలర్షిప్ లు పొందటానికి అర్హులన్నారు. అర్హత, ఆసక్తి కల విద్యార్దులు ఈ నెల 15 వ తేదీ లోపు www.sbi-fashascholarship.org/ వెబ్ సైట్ నందు తమ మార్కుల జాబితా, ఆధార్, ఫీజులు చెల్లించిన రశీదు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం ఫోటోతో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్దులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు 8520860785, 8886934260, నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.



# కేఓసి ఇంచార్జ్ మేనేజర్కి ఏఐటియుసి వినతిపత్రం అందజేత

టేకులపల్లి,నవంబర్06,ప్రజాజ్యోతి:

ఇల్లందు ఏరియా కేఓసిలోని ఏఐటియుసి పిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 7గంటలకు కేవసీమ నగర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఇంచార్జ్ మేనేజర్ ఉండం బ్రహ్మంకు కార్మికుల సమస్యల వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బ్రాంచ్ సహాయ కార్యదర్శ కొంగర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కరించాలని, తక్షణమే మెడికల్ బోర్డును ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని ఆయన కోరారు. కార్మికులకు అలవెన్స్ ( పెర్క్స) పై పన్నును కోల్ ఇండియా మాదిరిగా మనకు కంపెనీ చెల్లించాలని ఆయన కోరారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే నియామాక పత్రాలు ఇవ్వాలని ఆయన సంస్థలను కోరారు. కంపెనీలో మారుపేరులతో ఉద్యోగం చేస్తున్న వారి సమస్యను పరిష్కరించి వారికి అవకాశం కల్పించాలని ఆయన కొరారు.డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని,ఎన్నో రోజుల నుంచి పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలన వారు యాజమాన్యంను డిమాండ్ చేశారు.ఈ నెల 8వ తేదీ శనివారం సాయంత్రం జీఎం కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్, సహాయ కార్యదర్శి షెక్ సర్వర్, జివి శ్రీనివాస్, బాలుకుమార్, శ్యామ్ సుందర్, కనకరాజు, వెంకట నర్సయ్య, హిరలాల్, రేవంత్, ఇబ్రహీం,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఉప ఎన్నికల్లో మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలి మాజీ ఎంపీ నామ

## ఎన్టీఆర్ పేరును ఉపఎన్నికల కోసం వాడుకోవడం సరికాదు మాజీ ఎంపీ నామ

## పార్లమెంట్‌లోనే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేశా మాజీ ఎంపీ నామ

## ఎన్టీఆర్ బాటలో నడిచిన నాయకుడు కేసీఆర్ మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గురువారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ అభిమాని గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారని, మూడు సార్లు గోపీని ఆదరించినట్లే సునీత ను ఆదరించాలని జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరావు, కోనేరు కోనప్ప తదితరులుతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ చరిత్ర చూసినట్లయితే 1983 నుంచి ఎన్టీఆర్ విధేయుడిగా, నమ్మిన బంటుగా వున్న మాగంటి గోపీనాథ్ ఆయన చివరి శ్వాస వరకు వెంట వున్నారని, నాడు ఎన్టీఆర్ తర్వాత పేదలు, బడుగు బలహీన వర్గాలు కోసం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి మరల కేసీఆర్ వెంట నడిచారన్నారు. పదేళ్లల్లో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో,హైదరాబాద్ లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పట్టణం లో అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ ను గెలిపించారన్నారు. నాటి బిఆర్ఎస్ పాలనతో పోల్చి చూస్తే ఇప్పుడు వున్న ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల పాలనలో ఏమి చేయలేకపోయారన్నారు.ఎన్టీఆర్ పేరును ఉపఎన్నికల కోసం వాడుకోవడం సరికాదు.ఇప్పుడు కేవలం ఉపఎన్నికలు వచ్చాయని హైదరాబాద్ లో ఎన్టీఆర్ విగ్రహం పెడతామని మాట్లడుతున్నారు వారికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు? ఒక పెద్ద మనిషి అయితే సత్తుపల్లిలో మూడు సార్లు గెలిచి అక్కడ ఎన్టీఆర్ విగ్రహం కూడా పెట్టలేదని,అదే సత్తుపల్లి లో నేను మాజీ ఎమ్మెల్యే సండ్ర కలిసి మొదటి సారి ఎన్టీఆర్ విగ్రహం పెట్టామన్నారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా తాను ఎంపీ, పువ్వాడ అజయ్ మంత్రి గా వున్నా సమయం లో ఖమ్మం నడిబొడ్డు లో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్ పై రాయించమన్నారు. అయితే ఇప్పుడు ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను, లైట్లు తొలిగించారని ఇది చాలా బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఎన్టీఆర్ పేరు వాడుకుంటున్నారని వారికీ నిజంగా చిత్త శుద్ధి ఉంటే వెంటనే ఎన్టీఆర్ విగ్రహానికి తొలగించిన లైట్లు, చరిత్ర రాసిన రాళ్లు ఏర్పాటు చేయాలని నామ డిమాండ్ చేసారు.పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేశా –మాజీ ఎంపీ నామ జాతి మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదు.నామ తాను మొదటి సారి పార్లమెంటరీ పార్టీ నేత గా వున్న పదిహేనవ లోక్ సభ లో పోరాటం చేసి పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టించడం జరిగిందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ రాజకీయ బిక్ష పెట్టినారు అని మాట్లాడిన వారు ఎన్టీఆర్ ను వీడి చంద్రబాబు నాయుడు దగ్గరకు పోయి, అక్కడ నుండి ఆయనను వదిలి కేసీఆర్ దగ్గరకు పోయి,మరల కేసీఆర్ ను వదిలి పెట్టి రేవంత్ రెడ్డి దగ్గరకు పోయారన్నారు. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. ఇప్పుడు ఏమో జాతి గురించి మాట్లాడుతూ,సామాజిక వర్గం మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదన్నారు.రామోజీరావు ఒంటి పై చేయపడకుండా కేసీఆర్ చూసారు. కేసీఆర్ అందర్నీ అక్కున చేర్చుకున్నారని, తాను ఒకసారి కేసీఆర్, హరీష్ రావు దగ్గర వున్నప్పుడు రామోజీ రావును ఇబ్బంది పెట్టడానికి వేరే రాష్ట్రం నుండి కొందరు మఫ్టీలో వచ్చారని తెలిస్తే కేసీఆర్ అంగీకరించలేదని,తెలంగాణ రాష్ట్రం నుంచి ఎవరినీ తీసుకు వెళ్ళడానికి వీలులేదని కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఆ రోజు మహానుభావుడు రామోజీరావు ఒంటి పై చేయి పడకుండా కేసీఆర్ చేసారని, ఇది నేను కళ్లారా చూసానని నామ తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్ సమయంలో హైదరాబాద్ పట్టణం లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వలన చాలా మంది ప్రజలు కరెంట్ కోతలు, నీటి కష్టాలు లేని సురక్షితమైన ప్రదేశం హైదరాబాద్ లో ఉండాలని కోరుకునేవారన్నారు.ఇప్పుడు రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ప్రజల్లో ఒకడిగా అహర్నిశలు పని చేసిన మాగంటి గోపినాధ్ ను ఏ విధంగా ఆదరించి గెలిపించారో అదే విధంగా మాగంటి సునీతను మంచి మెజారిటీ తో గెలిపించాలన్నారు.†




# మోడల్ అంగన్‌వాడీ రూపకల్పనలో భాగస్వామ్యం కావాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపు

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 6, ప్రజా జ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికంగా, సురక్షితంగా, పిల్లల స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో “మోడల్ అంగన్‌వాడీ డిజైన్ ఛాలెంజ్” కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రస్తుత అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించినప్పుడు, సౌకర్యాలు, భద్రత, ప్రాధాన్యత , పర్యావరణ ,స్థిరత్వం వంటి అంశాలలో మెరుగుదలకు విస్తృత అవకాశాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు, ఈ నేపథ్యంలో, ప్రారంభ బాల్య సంరక్షణ , విద్య కోసం అంగన్‌వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే ఈ డిజైన్ ఛాలెంజ్ ప్రధాన ఉద్దేశం అన్నారు, డిజైన్ రూపకల్పనకు మొత్తం వ్యయం రూ.12 లక్షల నుండి రూ.20 లక్షల మధ్య (కన్సల్టెన్సీ ఫీజులతో సహా) ఉండాలని సూచించారు. బిల్ట్‌అప్ ఏరియా సుమారు 600 చదరపు అడుగులు ఉండి, ఆట స్థలం, అధ్యయన ప్రాంతం, వంటగది, నిల్వ గది ,టాయిలెట్ వంటి అన్ని అవసరమైన సదుపాయాలు కలిగి ఉండాలన్నారు, అదేవిధంగా ఈ డిజైన్ 30–40 మంది పిల్లలు , 10 మంది పెద్దలు ఉపయోగించగల విధంగా ఉండాలని సూచించారు.డిజైన్ సమర్పించే ఆర్కిటెక్టులు , కన్సల్టెంట్లు ప్రాజెక్ట్ రూపకల్పనతో పాటు అమలు దశలో సాంకేతిక సహకారం అందించగల సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపికైన ఉత్తమ డిజైన్ జిల్లాలోని ఇతర అంగన్‌వాడీ కేంద్రాలకు నమూనా ప్రాజెక్టుగా ఉపయోగించబడుతుందని తెలిపారు.డిజైన్ ప్రతిపాదనలను 2025 నవంబర్ 12 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించవలసి ఉంటుందన్నారు, ఆసక్తి గల ఆర్కిటెక్టులు తమ ప్రతిపాదనలు collector-bdd@telangana.gov.in అనే ఇమెయిల్‌కి పంపవచ్చని తెలిపారు.సమర్పించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల సాంకేతిక నిపుణులతో కూడిన కమిటీ పరిశీలించనుందని, మూల్యాంకన సమయంలో కార్యాచరణ, ఆవిష్కరణ, స్థానిక పదార్థాల వినియోగం, ఖర్చు సమర్థత, స్థిరత్వం , ప్రతిరూపణ సాధ్యత వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోబడతాయన్నారు, కమిటీ తీసుకునే నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుందని, జిల్లాలోని చిన్నారుల అభివృద్ధి, భద్రత, సృజనాత్మక వాతావరణం , విద్యా నాణ్యత పెంపు కోసం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యమైందని కలెక్టర్ తెలిపారు, జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్య భావనతో ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు, డిజైన్ నిపుణులు ఈ డిజైన్ ఛాలెంజ్‌లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం జిల్లాలో ఆవిష్కరణాత్మక దృక్పథానికి దోహదం చేసి, చిన్నారుల కోసం సురక్షితమైన , స్ఫూర్తిదాయకమైన నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించడంలో మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.




# కళ్ళుండి విద్యార్థుల వైపు చూడలేని గుడ్డిది రాష్ట్ర ప్రభుత్వం

- విద్యార్థులపై మొండి వైఖరి విడనాడాలి
- ఎస్. ఎఫ్. ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన విద్యార్థులు
- విద్యను రోడ్డుకీడ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

భద్రాచలం టౌన్,నవంబర్ 6 (ప్రజాజ్యోతి )

స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చినా స్పందించని ప్రభుత్వం విద్యార్థులకు విసుకు చెంది ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులు కలిసికట్టుగా భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ కి వినతి పత్రం ఇచ్చిఅనంతరం కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తున్నదని, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా వారిని విద్యకు దూరం చేయాలని చూస్తున్నదని ఖజానాలో డబ్బులు లేవు అని బుకాయిస్తున్నదని విమర్శించారు.

13 లక్షల మంది విద్యార్థుల ఫీజు పెండింగ్లో ఉండటం వలన వారి భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, డబ్బు లేదని డిప్యూటీ సీఎం చెప్పడం హస్యాస్పదం అని కొప్పుల రవీందర్ అన్నారు. ఒకపక్క ఒక్కో విద్యార్థికి 35000 చెల్లించవలసి ఉండగా గత రెండేళ్లుగా కొన్ని కోట్ల రూపాయలు బకాయిలు పేరుకుపోవడంతో బెస్ట్ అవైలబులి స్కీం కింద అడ్మిషన్లు పొందిన విద్యార్థుల భవిష్యత్తు ప్రైవేటు పాఠశాలలో ప్రశ్నార్థకంగా మారుతున్నది. మరోపక్క ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చుకోలేని పరిస్థితిలో కాలేజీ యజమాన్యాలు ఉన్నాయి.ఫీజు రీయింబర్స్మెంట్స్ స్కాలర్షిప్ కోసం ప్రభుత్వం చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వం 12000 కోట్లు టోకెన్లు ఇచ్చింది కానీ దీపావళి నాటికి 300 కోట్లు మాత్రమే విడుదల చేసిన తన అలవాటుగా వాగ్దాన బంగానికి పాల్పడింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదు. తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి 8500 కోట్లు పైచిలుక బకాయిలను చెల్లించాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇళ్లను మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చందు వరున్,దినేష్. వివిధ కాలేజీ అధ్యాపక బృందాలు టీచింగ్ నాన్ టీచింగ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# జాగ్రత్తలతోనే వ్యాధుల దూరం

## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## ప్రజలకు ప్రభుత్వ వైద్యుల సూచన

## పలు గ్రామాల్లో వైద్యశిబిరాల నిర్వహణ

టేకులపల్లి,నవంబర్06, ప్రజాజ్యోతి:

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జాగ్రత్తలతోనే వాటికి దూరంగా ఉండొచ్చని డాక్టర్ కందుల దినేష్ పేర్కొన్నారు.గురువారం బొమ్మనపల్లి, కుంటల్ల, సులానగర్, సంపత్ నగర్, దుబ్బతండ, కొత్త తండ, చింతోనిచెలక తండ, బోడు, కోయగూడెం,గంగారం, టేకులపల్లి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆరోగ్య సమావేశాలు, ఆదికర్మ యోగి గ్రామసభలు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరాలలో అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరిగింది. టేకులపల్లి లోని కస్తూరిబా గాంధీ బిసి బాలుర హాస్టల్లో జరిగిన వైద్య శిబిరంలో వైద్యాధికారి పాల్గొని పిల్లలను పరీక్షించి అవసరమైన వారికి తగు చికిత్సను అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిల్లలతో మాట్లాడుతూ చలికాలంలో చర్మ, శ్వాస సంబంధిత వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తాయని పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రతని పాటించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జ విజయ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హారిక,ధరణి,శైలజ, ఇంద్రజ, అమూల్య, ఏఎన్ఎంలు మానస, కమల, రమా కుమారి,కళావతి, వీరభద్రమ్మ,సులోచన, స్వప్న, వెంకటరమణ,అరుణకుమారి, సుజాత,లక్ష్మీ బాయి, చంద్రకళ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా



కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

## వందేమాతరానికి 150 ఏళ్లు

మొదటిపేజీ తరువాయి..

ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని



పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 8న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా 4 కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించనున్నారు. ఈ రైళ్లు బనారస్–ఖజురహో, లఖ్‌నవూ–సహరన్‌పుర్, ఫిరోజ్‌పుర్–దిల్లీ, ఎర్నాకుళం–బెంగళూరు మార్గాల్లో నడవనున్నాయి. నవంబర్ 8న ఉదయం 8.15 గంటలకు వారణాసిలో ప్రధాని ఈ రైళ్లకు జెండా ఊపి ప్రారంభించనున్నారు. భారత రైల్వే ఆధునికీకరణలో ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని ప్రధాన మంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. బనారస్–ఖజురహో వందే భారత్ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాల మీదుగా ఖజురహోకు చేరుకుంటుంది. దీని ద్వారా ప్రస్తుతం ఉన్న ప్రత్యేక రైళ్లతో పోలిస్తే దాదాపు 2 గంటల 40 నిమిషాల ప్రయాణ సమయం ఆదా కానుంది. లఖ్‌నవూ–సహరన్‌పుర్ వందే భారత్ రైలు సీతాపూర్, షాజహాన్‌పూర్, బరేలీ, మొరాదాబాద్, బిజ్నోర్ మీదుగా సహారన్‌పుర్ చేరుకుంటుంది. దాదాపు 7 గంటల 45 నిమిషాల్లో ప్రయాణం పూర్తి చేస్తుంది. దీంతో దాదాపు గంటపాటు సమయం ఆదా అవుతుంది. ఫిరోజ్‌పూర్–దిల్లీ వందేభారత్ రైలు కేవలం 6 గంటల 40 నిమిషాల్లో దిల్లీ చేరుకోనుంది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్, బఠిండా, పటియాలా నగరాల మీదుగా రాజధాని చేరనుంది. ఎర్నాకుళం–బెంగళూరు వందేభారత్ రైలు 8 గంటల 40 నిమిషాల్లో ప్రయాణం పూర్తి చేస్తుంది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య సేవలందించనుంది.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే ఆందోళన బాట తప్పదు

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం

గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం నాడు శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉదన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు.లి ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన






హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కోడ్‌ను ఉల్లంఘించేలా సీఎం ప్రసంగాలు

మొదటిపేజీ తరువాయి..



చాలా అంశాలు తీసుకెళ్లింది. బీఆర్ఎస్ తరపున కేంద్ర ఎన్నికల సంఘంతో సంప్రదింపులకు కేసీఆర్ తనతో పాటు సోమా భరత్‌ను నియమించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు మేము కేటీఆర్‌తో కలిసి ఇటీవలే ఢిల్లీ వెళ్లి మా అభిప్రాయాలు చెప్పాం. దురదృష్టవశాత్తు కేంద్ర ఎన్నికల సంఘం పక్ష పాత వైఖరితో పని చేస్తోంది. గత శాసనసభ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మా పార్టీ నేతల పై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. మా అధినేత కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిలపై ఏవో వ్యాఖ్యలు చేశారని అప్పట్లో 48 గంటల పాటు వారి ప్రచారం పై నిషేధం విధించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాలు కోడ్‌ను ఉల్లంఘించేలా ఉన్నా ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఈసీని సూటిగా ప్రశ్నిస్తున్నాము. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే పథకాలు బంద్ అవుతాయని సీఎం అనడం కోడ్ ఉల్లంఘన కాదా ? బీఆర్ఎస్‌కు ఓటేస్తే జూబ్లీహిల్స్‌కు రానని అజారుద్దీన్ అనడం కోడ్ ఉల్లంఘన కాదా ? కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం ఎలా చేస్తారో చూస్తా అని బెదిరించడం కోడ్ ఉల్లంఘన కాదా..? ఇక్కడి ఎన్నికల ప్రధానాధికారికి ప్రతిరోజూ మా నేతలు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోరా..? అని వినోద్ కుమార్ ప్రశ్నించారు. భాద్యతాయుతమైన పదవిలో ఉన్నవుడు సీఈవో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. సుదర్శన్ రెడ్డి మా ఫిర్యాదులపై ఎందుకు స్పందించడం లేదు? ఇప్పటివరకు కాంగ్రెస్‌కు కనీసం ఎందుకు నోటీసులు ఇవ్వరు? ఈసీ పక్షపాత వైఖరిపై హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్తాం. విప్ ఆది శ్రీనివాస్ మున్నూరు కాపు భవనానికి రూ. 8 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి ఎలా లేఖ రాస్తారు..? ఆది శ్రీనివాస్ లేఖపై సీఈఓపై చర్యలు తీసుకోరా..? చర్యలు తీసుకుంటే ఆయన పదవి పోవడం ఖాయం. మత కలహాలు రేపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. ఎన్నిక ముగిసేలోపు ఏవైనా ఘర్షణలు జరిగితే సీఈవోదే భాద్యత. బైండోవర్ చేసిన వారు నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ఈసీ చర్యలు చేపట్టడం లేదు. మేము లేవనెత్తిన అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఢిల్లీలో మా బృందం సీఈసీని కలిసి ఇక్కడి ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ఫిర్యాదు చేసిందని వినోద్ కుమార్ అన్నారు. గతంలో శేషన్ కేంద్ర ఎన్నికల ముఖ్య కమిషనర్‌గా ఉన్నపుడు ప్రధాన మంత్రి కార్యాలయం పిలిచినా వెళ్లలేదు. ఆయన నిష్పక్షపాతంగా పని చేశారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతపై కొందరు అధికారులు నీళ్లు చల్లుతున్నారు. మేము భాద్యతాయుతంగా మాట్లాడుతున్నాం. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పని చేయకపోతే అది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు. గతంలో రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించినా ఈసీ చర్యలు తీసుకోలేదు. ఇపుడు కూడా అదే ధోరణిలో రేవంత్ ఏం మాట్లాడినా ఈసీకి పట్టడం లేదు. తప్పు చేసిన వారిని దేవుడు చెప్పినా ఈసీ వదల కూడదు. కేంద్ర బలగాలను జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో మోహరించాలని ఢిల్లీ లో మా బృందం సీఈసీకి ఫిర్యాదు చేసింది. రాష్ట్ర పోలీసులు కాంగ్రెస్ కు కొమ్ము కాస్తున్నారు. నవీన్ యాదవ్ బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరించినా చర్యలు తీసుకోవడం లేదా ?.. అసలు ఎన్నికల కమిషన్ ఉందా.. అనే అనుమానం కలుగుతోందని అన్నారు. ముస్లింల పట్ల బెదరింపు ధోరణితో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, అతనిపై చర్య తీసుకోవాలని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, మహ్మద్ షకీల్, బీఆర్ఎస్ నేతలు ప్లలె రవికుమార్, కిశోర్ గౌడ్, సల్మాన్‌ఖాన్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ మైనార్టీ నేతలు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలపై జరుగుతున్న దాడులు, ముస్లింలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు. ముస్లింలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డికి వేర్వేరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మైనార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.

## విద్యాసంస్థల సమాఖ్యకు ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

అనుమతి నిరాకరించగా.. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి సభలను అనుమతించడం లేదని.. ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించినట్లు తెలిపింది. దీనిపై సమాఖ్య ఈసీ మెంబర్స్ ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఉదయం హైకోర్టు ఈ అంశంపై అత్యవసర విచారణ జరుపనున్నది. ఎల్‌బీ స్టేడియంలో కాకపోతే సికింద్రాబాద్, ఉప్పల్, సరూర్‌నగర్ స్టేడియాల్లో సభను నిర్వహించుకునేందుకు అవకాశం ఇవ్వాలని పోలీసులను కోరగా.. అనుమతి నిరాకరించారు. 8వ తేదీన అధ్యాపకుల స్వాంతన సభను బండ్లగూడలోని అరోరా ఇంజినీరింగ్ క్యాంపస్‌కి మార్చాలని నిర్ణయించారు. శుక్రవారం హైకోర్టు ఇచ్చే తీర్పును బట్టి మహాసభను ఎక్కడ నిర్వహించాలనేది ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య నిర్ణయించనున్నది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ నెల 11న తలపెట్టిన విద్యార్థుల మహార్యాలీని 15వ తేదీకి వాయిదా వేసినట్లు ఈసీ కోర్ కమిటీ సభ్యులు వెల్లడించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135–ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967